



# పెన్ పవర్


తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 200 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 27 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 200 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 27 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

- పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు
- బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్
- నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో పవన్ స్పందిస్తూ... తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ-సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి 'సేతు బంధన్' పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి... చంద్రబాబు కీలక ఆదేశాలు



- రాజమండ్రి శివారులో రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి
- పాస్టర్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన
- అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలంటూ చంద్రబాబు ఆదేశం

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రి శివారులో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై వస్తున్న ఆరోపణలపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. పాస్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఈ ఘటనపై రాష్ట్రం హెూం మంత్రి అనిత తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ కు ఫోన్ చేసి ఘటనపై ఆరా తీశారు.


వివరాలు 2లో..


## జపాన్ ప్రతినిధి బృందంతో సీఎం చంద్రబాబు సమావేశం



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతిలో ఈరోజు జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ భేటీలో పరస్పర సహాయసహకా రాలపై కీలక చర్చ జరిగినట్లు ముఖ్యమంత్రి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు.

"ఈరోజు అమరావతిలో జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాం. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లో జపాన్ పెట్టుబడులను విస్తరించడంపై చర్చలు జరిగాయి. వృద్ధికి కొత్త అవకాశాలను అందించడానికి నౌకానిర్మాణం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ఆటోమొబైల్స్, విద్య వంటి వివిధ రంగాలలో సహకారాన్ని అన్వేషించడంపై మా చర్చలు కొనసాగాయి" అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట

- వైసీపీ హయాంలో లిక్కర్ స్కామ్ పై సీఐడీ కేసు నమోదు
- మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన సీఐడీ
- ఏప్రిల్ 3 వరకు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దన్న హైకోర్టు



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ వ్యవహారంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. వైసీపీ హయాంలో మద్యం కుంభకోణం జరిగిందని సీఐడీకి ఫిర్యాదులు అందాయి. దీంతో సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. మిథున్ రెడ్డిని నిందితుడిగా చేర్చారు. దీంతో, ఆయన


వివరాలు 2లో..


## చంద్రబాబుకు మెసేజ్ చేసినా రెస్పాన్స్ రాలేదు



- రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో పాస్టర్ ప్రవీణ్ కు పోస్టుమార్టం
- కేసును సీబీఐకి అప్పగించాలన్న కేఏ పాల్
- ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రి శివార్లలో జరిగిన ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహానికి రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మరోవైపు ఆసుపత్రి వద్దకు చేరుకున్న


వివరాలు 2లో..


## రాహుల్ గాంధీ వల్ల కాంగ్రెస్ కంటే బీజేపీకే ఎక్కువ లాభం

- రాహుల్ ఉద్దేశాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్న యూపీ ముఖ్యమంత్రి
- విదేశాల్లో భారతదేశంపై ఆయన చేసే విమర్శలు గమనిస్తున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వల్ల కాంగ్రెస్ కంటే బీజేపీకే ఎక్కువ ప్రయోజనమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ప్రతిపక్షంలో అలాంటి నేత ఒకరు ఉంటే


వివరాలు 2లో..


## హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను

- తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క
- తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క
- అక్బరుద్దీన్ ఒవైసీని ఉద్దేశించి మంత్రి సీతక్క వ్యాఖ్యలు



పెన్ పవర్ డెస్క్:"నేను తెలుగు గడ్డ మీద పుట్టాను. నా మాతృభాష తెలుగు. అందుకే నేను హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను. నేను తెలుగు వ్యక్తిని" అని తెలంగాణ మంత్రి సీతక్క శాసనసభలో అన్నారు. మజ్లిస్ పార్టీ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్

## గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

- రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చునని స్పష్టం చేసిన అశ్వినీ వైష్ణవ్
- కేంద్రం నైతికతను ప్రశ్నించే హక్కు లేదన్న కేంద్ర మంత్రి
- రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినా కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వం గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కీలక ప్రకటన చేసింది. ఈ అంశాలకు సంబంధించి రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడిం చారు. వీటిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుం టుందని ఆయన తెలిపారు.


వివరాలు 2లో..


## మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన

- ఎన్డీఎస్ఏ తుది నివేదిక వచ్చాక మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులపై దృష్టి సారిస్తామన్న మంత్రి
- కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న మంత్రి
- ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం తాత్కాలిక ఎదురుదెబ్బ అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి



పెన్ పవర్ డెస్క్:మేడిగడ్డ బ్యారేజీకి సంబం ధించిన విజిలెన్స్ నివేదిక అందినట్లు మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి తెలిపారు. ఎ న్డీఎస్ఏ తుది నివేదిక అంది న వెంటనే మరమ్మతులపై దృష్టి సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభలో బడ్జెట్‌పై


వివరాలు 2లో..


## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం

- ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల
- ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు
- ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్: ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని, దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని ఆహారం పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్నారు. కాగా, ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీ నిలబెట్టుకుంటున్న కూటమి సర్కార్ 2024 నవంబర్ 01న ముఖ్యమంత్రి


వివరాలు 2లో..


## కాళేశ్వరం ప్రాజెక్టు ఎనిమిదో ప్రపంచ వింత అని ప్రచారం చేయించారు



పెన్ పవర్ డెస్క్:కాళేశ్వరం ప్రాజెక్టును ఎనిమిదో ప్రపంచ వింతగా పెయిడ్ ప్రచారం చేయించారని, ఆ ప్రాజెక్టుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆరే ఇంజినీర్ అని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు విమర్శించారు. శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్ రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్ష నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

- కాళేశ్వరం ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ అని విమర్శ
- మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం తప్పన్న బీజేపీ ఎమ్మెల్యే

## ఎడిటర్ వ్యూ

# పొంచి ఉన్న ఆయిల్ సంక్షోభం...

పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎఉ?కవగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే.అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది. 2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది.ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ.స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 202122 లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.

# రాహుల్ గాంధీ వల్ల కాంగ్రెస్ కంటే బీజేపీకే ఎక్కువ లాభం

- మొదటి పేజీ తరువాయి
అధికార పక్షం సాఫీగా నడుస్తుందంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ చేసిన భారత్ జోడో యాత్రపైనా యోగి విమర్శలు గుప్పించారు. అది భారత్ జోడో యాత్ర కాదని భారత్ థోడో యాత్ర అని విమర్శించారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లి అక్కడ మన భారత దేశాన్ని తీవ్రంగా విమర్శిస్తారని, ఆయన వ్యాఖ్యల వెనకున్న మర్మాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని వివరించారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ మనస్తత్వాన్ని జనం గుర్తిస్తున్నారని తెలిపారు. ఆయనలాంటి నేతలు ప్రతిపక్షంలో ఉండటం బీజేపీకి ఎంతో లాభిస్తుందని సెటైర్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అయోధ్య రామ మందిరం అంశాన్ని వివాదాస్పదం చేయాలని ప్రయత్నించిందని ఆరోపించారు. దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ముస్లిం మహిళల సమస్యలకు పరిష్కారం ఎందుకు చూపలేకపోయిందని యోగి ప్రశ్నించారు. ట్రిపుల్ తలాక్ ను ఎందుకు రద్దు చేయలేకపోయిందని, కుంభమేళాను గర్వంగా ఎందుకు ప్రమోట్ చేయలేకపోయిందని నిలదీశారు. ప్రపంచ దేశాలకు దీటుగా భారత్ ను ఎందుకు నిర్మించలేకపోయిందని యోగి ప్రశ్నించారు.

# తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం

- మొదటి పేజీ తరువాయి
చంద్రబాబు నాయుడు దీపం-2 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి తెలిపారు. దీపం-2 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయన్నారు. కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దీపం-2 పథకం రూపొందించాయని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా దీపం-2 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుంది.ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.

**ప్రతి ఏడాది**

ఏప్రిల్-జూలై (01)
ఆగష్టు-నవంబర్ (01)
డిసెంబర్-మార్చి (01)
మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు.

**ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు**

1)ఎల్.పి.జి.కనెక్షన్ కలిగి ఉండటం
2) రేషన్ కార్డ్
3) ఆధార్ కార్డు
4). ఆధార్ కార్డుతో రైస్ కార్డు అనుసంధానం అయి ఉండాలి

ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట

- మొదటి పేజీ తరువాయి
ముందస్తు బెయిల్ కోసం గతంలోనే ఏపీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోర్టు మిథున్ రెడ్డికి తాత్కాలిక ఊరటను కల్పించింది. మిథున్ రెడ్డి పిటిషన్ పై ఏప్రిల్ 3న తీర్పును వెలువరిస్తామని... అంతవరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని సీఐడీ పోలీసులను ఆదేశించింది.మరోవైపు, టీడీపీ ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు నిన్న లోక్ సభలో ఏపీ లిక్కర్ కుంభకోణం అంశాన్ని లేవనెత్తారు. సభ కొనసాగుతుండగానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా కృష్ణదేవరాయలును పార్లమెంట్ లోని తన కార్యాలయానికి పిలిపించుకుని లిక్కర్ స్కామ్ గురించి వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ పరిణామాలు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తున్నాయి.

# పాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతి... చంద్రబాబు కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి
ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించాలని ఆదేశించారు. రాజానగరం సీఐ వీరయ్యగౌడ్ మాట్లాడుతూ రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని... ఈ ప్రమాదంలో పాస్టర్ ప్రవీణ్ మరణించాడని చెప్పారు. హైదరాబాద్ నుంచి బుల్లెట్ పై బయల్దేరిన ప్రవీణ్... అర్ధరాత్రి సమయంలో ప్రమాదానికి గురయ్యారని తెలిపారు. రహదారి పైనుంచి ప్రమాదవశాత్తు కిందకు జారిపోయారని... వాహనం అతనిపై పడిపోవడంతో ఆయనకు బలమైన గాయాలయ్యాయని, ఈ ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఉదయం 9 గంటల వరకు ఆయనను ఎవరూ గమనించలేదని తెలిపారు. మరోవైపు, ప్రవీణ్ కుమార్ మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ క్రైస్తవ సంఘాలు రాజమండ్రిలో ఆందోళన చేపట్టాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు విచారణకు ఆదేశించారు.

# చంద్రబాబుకు మెసేజ్ చేసినా రెస్పాన్స్ రాలేదు

- మొదటి పేజీ తరువాయి
కేఏ పాల్ పోస్టుమార్టం జరుగుతున్న మార్చురీ వద్దకు వెళ్లారు. పోస్టుమార్టం ప్రక్రియను తాను కూడా పరిశీలిస్తానని చెప్పారు. అయితే, పోస్టుమార్టం గదిలోకి అనుమతించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ... ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రవీణ్ మృతిపై అనుమానాలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మంత్రి అనితకు మెసేజ్ లు చేసినా వారి నుంచి రెస్పాన్స్ రాలేదని తెలిపారు. ప్రవీణ్ మృతిపై క్రైస్తవులకు ఉన్న అనుమానాలను అధికారులు నివృత్తి చేయాలని చెప్పారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందో ఆధారాలతో వివరించాలని కోరారు.

# అత్యవసరంగా ల్యాండ్ అయిన యోగి ఆదిత్యనాథ్ విమానం

**ఆగ్రాలోని ఖేడియా విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్**

**టేకాఫ్ అయిన 20 నిమిషాలకే సాంకేతిక సమస్య**

**మరో విమానంలో లక్నోకు వెళ్లిన యోగి ఆదిత్యనాథ్**

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రయాణిస్తున్న ఛార్టర్డ్ విమానం సాంకేతిక లోపం కారణంగా ఆగ్రాలోని ఖేడియా విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది.ఆగ్రా పర్యటనలో ఉన్న యోగి ఆదిత్యనాథ్ మధ్యాహ్నం 3.40 గంటలకు పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. విమానం టేకాఫ్ అయిన 20 నిమిషాల తర్వాత సాంకేతిక సమస్య తలెత్తడంతో పైలట్లు వెంటనే విమానాన్ని వెనక్కి మళ్లించి, ముందు జాగ్రత్తగా ఖేడియా విమానాశ్రయంలో దింపారు.ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కోసం ఢిల్లీ నుండి మరో విమానాన్ని పంపించారు. ఆయన సుమారు గంటన్నర సేపు ఆగ్రా విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారు. ప్రత్యామ్నాయ విమానం చేరుకున్న తర్వాత లక్నోకు బయలుదేరారు.

# గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి
డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, దీనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తన నైతిక బాధ్యత నుంచి తప్పించుకుంటోందా అని మారన్ ప్రశ్నించారు.అశ్వినీ వైష్ణవ్ స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం నైతికతను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదని అన్నారు. ఈ అంశంపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం నైతిక, చట్టబద్ధ అధికారాన్ని ఇచ్చిందని స్పష్టం చేశారు. సమాఖ్య నిర్మాణాన్ని అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇది రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, తమకు అందిన ఫిర్యాదుల ఆధారంగా 1410 గేమింగ్ సైట్లను నిషేధించినట్లు ఆయన తెలిపారు.

# మేడిగడ్డ బ్యారేజీ, ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన

- మొదటి పేజీ తరువాయి
చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు లేవనెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టల రూపకల్పన, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. డీపీఆర్‌లో షీట్ పైల్స్ పేర్కొన్నప్పటికీ, నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ ఉపయోగించారని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రపంచ స్థాయి నిపుణులను భాగస్వాములను చేసి సహాయక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే తాను స్వయంగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించానని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రెండు రోజుల క్రితం పరిస్థితిని సమీక్షించి, సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారని తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదం తాత్కాలిక అవరోధమని, దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఆయన స్పష్టం చేశారు. తమ్మిడిహట్టి

ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. తక్కువ ఖర్చుతో, త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా యూపీఐ సేవల్లో అంతరాయం

**యూపీఐ సర్వర్ డౌన్**

**తీవ్ర ఇబ్బందులుపడుతున్న వినియోగదారులు**

**గంటకు పైగా నిలిచిన ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం సేవలు**




దేశవ్యాప్తంగా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. యూపీఐ సర్వర్ డౌన్ కావడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూపీఐ ద్వారా జరిగే ఆన్‌లైన్ సేవలు దాదాపు గంటకు పైగా నిలిచిపోయాయి.ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి సేవలు పనిచేయడం లేదు. పెట్రోల్ బంకులు, హోటళ్లు, రెస్టారెంట్లు మొదలైన వివిధ ప్రాంతాల్లో ఆన్‌లైన్ చెల్లింపులు చేయాలనుకున్న వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై వినియోగదారులు సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.సాయంత్రం ఏడు గంటల తర్వాత యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. యూపీఐపై ఆధారపడిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను.. నేను తెలుగు బిడ్డను

- మొదటి పేజీ తరువాయి
ప్రభుత్వాన్ని నిందిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెబుతున్నారని, కానీ తాను తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానని ఆమె అన్నారు.

**పంచాయతీరాజ్ సవరణ బిల్లుకు ఆమోదం**

పంచాయతీరాజ్ సవరణ బిల్లును తెలంగాణ శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారని, ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారని తెలిపారు. సభ్యులు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలిస్తామని ఆమె వెల్లడించారు.రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారని, ఆ చట్టాన్ని 1/70గా పిలుస్తారని తెలిపారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 చట్టం కృషి చేస్తోందని వెల్లడించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అయితే అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారని ఆమె అన్నారు.ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నామని సీతక్క అన్నారు. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనల ఆధారంగా మున్సిపాలిటీలుగా నవీకరిస్తున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయని, రెవెన్యూ పరంగా మరో మండలంలో ఉంటున్నాయని, ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మనం ఆమోదించుకున్నామని, కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయని అన్నారు. అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

పెన్ పవర్
ప్రకాశం




# నిఘా నీడలో ఉపాధ్యక్ష ఎన్నిక




**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 26**

మండల ఉపాధ్యక్ష ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సీ సీ కెమెరాలు ఏర్పాట్లు చేశారు.ఉపాధ్యక్ష ఎన్నిక జరిగే సమయంలో అల్లర్లు జరగకుండా ముందు జాగ్రత్తగా సీ సీ కెమెరాలు ఏర్పాటు చేశారు.అల్లర్లు,గొడవలకు చెక్ పెట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇందుకు పుల్లల మండల పరిషత్ కార్యాలయంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. మండల ఉపాధ్యక్ష ఎన్నికలు సజావుగా జరిగేలా ఈ దిశగా అడుగేయడం గమనార్హం.

**అసెంబ్లీ ఎన్నికల్లో...**

గత శాసనసభ ఎన్నికల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ చేపట్టారు. ఇది సత్ఫలితాన్ని ఇవ్వడంతో ప్రస్తుత ఉపాధ్యక్ష పదవి ఎన్నికల్లోనూ అమలు చేస్తున్నారు.నిఘా నీడలో ఉపాధ్యక్ష ఎన్నిక జరిగేలా ఏర్పాట్లు పూర్తిచేశారు. ఎన్నిక జరిగే హాల్ లో,బయట ప్రాంగణంలో, ఆఫిస్ వెనుక భాగంలో, మెయిన్ రోడ్డులో కెమెరాలు బింగించారు. నిఘా కెమెరాల లోపల చిప్ అమరుస్తారు. అందులో ఎన్నిక ప్రక్రియ రికార్డు అవుతుంది. ఎక్కడైనా సమస్య ఎదురైతె వెంటనే అందులో చూసేందుకు ఆస్కారం ఉంటుంది.ఒక రోజు ముందు మండల పరిషత్ కార్యాలయంలో యుద్ధప్రాతిపదికన బిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

# పగలే వెన్నెలా



**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 26**

పెద్ద ఇర్లపాడు పంచాయతీ పరిధిలోని అన్నపురెడ్డి పల్లె గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలకు ఉన్న వీధి దీపాలు నిత్యం వెలుగుతూ పగలే వెన్నెలా అనే విధంగా ఉన్నాయి. దీంతో విద్యుత్ వృథా అవుతుంది. అర్పితే వెలగవని నిరంతరం వెలిగే విధంగా ఏర్పాటు చేసినట్లు అక్కడ గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి స్విచ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు...

**కార్యకర్తల సమిష్టి కృషి పట్టుదలతోనే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగలిగింది.**

**కుటుంబ సాధికార సభ్యులకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఇవ్వనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.**

**రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని కార్యకర్తలు బాధ్యతాయుతంగా కృషి చేయాలి.**

**కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేసిన దిశా నిర్దేశం.**









**కొమరోలు పెన్ పవర్ మార్చి 26**

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తే అధినేత అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం కొమరోలులోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహ ప్రాంగణంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సమావేశానికి మండలంలోని 14 గ్రామపంచాయతీలకు చెందిన తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలో చెందిన నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ,గత ఎన్నికలలో తనతో పాటు రాష్ట్రంలో కూటమి పార్టీలకు చెందిన 161 మంది ఎమ్మెల్యేలు ఘన విజయం సాధించడం వెనుక ఆయా పార్టీల కార్యకర్తల సమిష్టి కృషి పట్టుదలే కారణమని అన్నారు. 25 సంవత్సరాల తరువాత గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా రెపరెపలాడానికి కార్యకర్తలకు కృషి పట్టుదలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి అభ్యర్థులు తిరుగులేని ఘన విజయం సాధించేందుకు కార్యకర్తలు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని జడ్పిటిసి ,ఎంపీపీ ,ఎంపీటీసీలు సర్పంచులతోపాటు అన్ని ప్రజా ప్రతినిధుల స్థానాలను కూటమి అభ్యర్థులు విజయం సాధించి మండలంలో క్లీన్ స్విప్ చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా పట్టుదలకు కృషి చేయాలన్నారు. గ్రామ, వార్డు స్థాయి నుంచి పార్టీలను బలోపేతం చేసేందుకు ఇప్పటినుంచి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని ఆయన దేశాన్ని నిర్దేశం చేశారు .అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలమని గత ఎన్నికలలో కూటమి పార్టీల కార్యకర్తలు రుజువు చేశారని ఆయన పేర్కొన్నారు .కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం అమలులో ఉన్నందువల్ల డబుల్ ఇంజన్ సర్కారు తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారికి ప్రభుత్వ ఆశయాలు లక్ష్యాలపై పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికునిగా పని చేయాలని ఆయన కోరారు .గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఖజానాను లూటీ చేసి దోచుకుని వెళ్లిందని ,దీనితో కూటమి ప్రభుత్వంపై మోయలేని అప్పుల భారం పడినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో తన అనుభవాన్ని ప్రదర్శిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను తప్పనిసరిగా నెరవేర్చి ప్రజల నుంచి మంచి ప్రభుత్వమనే పేరు పొందేందుకు వారు పాటుపడుతున్నారని అన్నారు. గత పది నెలల కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, సామాజిక పెన్షన్ల పెంపుదల, మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందుచేత, లాండ్ టైటింగ్ యాక్ట్ రద్దు ,తదితర అనేక పథకాలను అమలు చేశారన్నారు .వచ్చే జూన్ నుంచి తల్లికి వందనం పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి ఏడాదికి 15వేల రూపాయలు చొప్పున అందించనున్నారని ,అంతేగాక రైతుల అభ్యున్నతికి ఏడాదికి 20 వేల రూపాయలు రైతుల ఖాతాలు జమ చేసేందుకు కూటమి ప్రభుత్వం సంసిద్ధంగా ఉండదని ఆయన పేర్కొన్నారు.

స్థానిక సంస్థలు పార్టీకి గుండె వంటివని అందువల్ల ఆ సంస్థలలో ఘన విజయం సాధించేందుకు కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేయాలని ఎలాంటి పరిస్థితులలో కూడా ప్రత్యర్థులకు అవకాశాలు రాకుండా చూడాలన్నారు. కొమరోలు మండలంలో కూటమి పార్టీల కార్యకర్తలు అంకితభావంతో చురుకుగా పనిచేస్తున్నారని వారి పీతలకు సంపూర్ణ విశ్వాసం నమ్మకం ఉన్నదని అయినప్పటికీ మరొక మారు వారి బాధ్యతలను గుర్తు చేసేందుకే పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించవలసి వచ్చిందని ఆయన తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసి పార్టీ వైపు మళ్ళించగల నాయకులనే కుటుంబ సాధికార సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాలు మరింత చురుకుగా సాగాలని సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందితే ఆ కుటుంబానికి పార్టీ పరంగా ఐదు లక్షల రూపాయలు అందించి ఆదుకొండమే కాకుండా ,ఆ కుటుంబంలోని పిల్లల భవిష్యత్తు కూడా చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే వివరించారు. కొమరోలు మండలం తనకు సొంత మండలం అని, కొమరోలు గ్రామం సొంత గ్రామం, జన్మస్థలం అని అందువల్ల కొమరోలు మండలం పై తనకు ఎనలేని అభిమానం, మమకారం ఉన్నదని అన్నారు .తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించి పార్టీ జెండా రెపరెపలాడించేందుకు నేతలు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు .మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తమ ప్రసంగంలో గత వైసీపీప్రభుత్వం చేసిన ప్రజావ్యతిరేక కార్యక్రమాలు, దోపిడీ, అవినీతి, అక్రమాలు దౌర్జన్యాలను వివరిస్తూ, కూటమి ప్రభుత్వం గత పది నెలలుగా చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఎన్డీఏ ప్రభుత్వాలకు అనుకూలంగా నినాదాలు చేయించారు. కార్యకర్తలు నేతలు రెట్టింపు ఉత్సాహంతో నినాదాలు చేశారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులకుర్తి వెంకటేశ్వర్లు, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,తెలుగుదేశం పార్టీ మహిళ విభాగం నాయకురాలు షేక్ హసీనా తో పాటు పలువురు తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీజి పై కోపమెందుకు

**ఉపాధిహామి పథకం కార్యలయంలోని బీరువాపై గాంధీజీ చిత్రపటం**

**రాష్ట్ర నాయకులకు ఉన్న విలువ జాతిపిత గాంధీజికు లేదా అంటు విమర్శలు**





**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 26**

దేశ స్వాతంత్ర్యం కోసం శాంతియుత మార్గంలొ పోరాడిన మహాత్మగాంధీజి అంటే ,అందరికి ఎనలేని గౌరవం, భక్తి పూర్వకమైన అభిమానం. కాని త్రిపురాంతకం మండల మహాత్మగాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు మాత్రం గాంధిజీ చిత్రపటం అంటే కోపం వచ్చేసినట్టుంది. గాంధీజి కంటే రాష్ట నాయకులు గోప్ప అనుకున్నారో పూజ్య బాపూజి చిత్రపటాన్ని ఓ మూలన ఉన్న బీరువాపై ఉంచేసారు. అసలు పథకం పేరే మహాత్మగాంధి జాతీయగ్రామీణ ఉపాధిహామి పథకం అయితే గాంధీజీ చిత్రపటంపై చిన్నచూపు చూడటం ఏమిటని,ఉపాధిహామి పథకం పేరు మారుస్తున్నారా అంటు విమర్శలు వినపడుతున్నాయి..బ్రిటిష్ తెల్లదొరల కబంధా హస్తాలనుండి దేశస్వాతంత్ర్యం సాధించిన గాంధిజీ కంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ప్రాధాన్యత ఇవ్వడం ఉపాధిహామిపథకం అధికారుల అతి భక్తిని తప్పు పడుతున్నారు మండల ప్రజలు.ఇప్పటికైన మూలన బీరువాపైన ఉంచిన గాంధీజీ చిత్రపటానికి గౌరవించి జాతీయ నాయకుల సరసన చేర్చాలని కోరుతున్నారు.

# విద్యార్థులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

## స్పందన విద్యాసంస్థలలో ఘనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ ఫెస్ట్.

## గిద్దలూరు రూరల్ సి.ఐ.రామకోటయ్య









**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

విద్యార్థిని, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి కృషి, పట్టుదలతో ముందుకు సాగాలని ఇందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య పేర్కొన్నారు. బుధవారం నాడు రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థలలో స్పోర్ట్స్ ఫెస్ట్ ను గిద్దలూరు రూరల్ సి.ఐ. రామకోటయ్య చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సి.ఐ. రామకోటయ్య స్పందన విద్యాసంస్థల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ను ఆవిష్కరించి , రిబ్బన్ కట్ చేసి, కాగడాతో ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మారు మూల ప్రాంతమైన రాచర్ల గ్రామంలో స్పందన విద్యాసంస్థలలో స్పోర్ట్ ఫెస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించుటకు క్రీడాపోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని , విద్యార్థులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటల,పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటలన్నారు. క్రీడలు మానాసికఉల్లాసాన్ని ఇస్తాయని, కాకుండా క్రీడలో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ , ప్రయివేట్ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు. పట్టణాలకు పరిమితమైన క్రీడా పోటీలని ఒక గ్రామంలో నివహించటం పట్ల విద్యాసంస్థల యాజమాన్యం ను సీఐ రామకోటయ్య అభినందించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమర్ రెడ్డి మాట్లాడుతూ ఆటల పోటీలు విద్యార్థుల శారీరక , మానసిక వికాసానికి తోడ్పాటునందించడమేగాక విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడతాయన్నారు . విద్యార్థుల అంతరాల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదపడుతాయన్నారు ఈ స్పోర్ట్స్ ఫెస్ట్ వారం రోజుల పాటు ఉదయం 8 నుండి 10 గంటల వరకు జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐ రామకోటయ్య ను స్పందన విద్యాసంస్థల యాజమాన్యం దుశ్శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాద్యాయినీ ఉపాద్యాయులు , సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు బహూకరించిన ముండ్లపాడు పంచాయతీ యువత




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా, వాటిని చేదించడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఉపయోగం ఉంటుందని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కోరారు. అందుకు స్పందించి ముండ్లపాడు గ్రామ పంచాయతీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం కోసం పది కెమెరాలను గిద్దలూరు అర్బన్ సీఐ కి అందించారు. ఆ కెమెరాలను ముండ్లపాడు పంచాయతీ ఉప సర్పంచ్ కడియం శేషగిరి, బురుజుపల్లె అరిగేల నారాయణ, ముండ్లపాడు ఓబుళపతి తిమ్మారాజు చెరువు చైర్మన్ నల్లగట్ల నర్సయ్య, చిన్నా, పవన్ లు. వీటిని ముండ్లపాడు లో పలు సెంటర్ లలో ఏర్పాటుచేయనున్నారు. గ్రామంలో సి సి కెమెరాల ఏర్పాటుకు కెమెరాలను బహుకరించిన వారిని సీఐ సురేష్ అభినందించారు. సి సి కెమెరాల వలన నేరాలను అరికట్టేందుకు వీలుకలుగుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో దాతలు ముందుకు వచ్చి సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇమ్మిడి. కాశీనాథ్



**పెన్ పవర్, తర్లుపాడు, మార్చ్ 26:**

ప్రకాశం జిల్లా తర్లుపాడు మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కందుల కొనుగోలు కేంద్రానికి ముఖ్య అతిథిగా మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ వచ్చారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు దుశ్యాలవాళ్ళతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రైతన్నకు బాసటగా నిలిచేందుకే కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కనుక మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో స్థానిక రైతు సేవ కేంద్రంలో ;ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద పంటను విక్రయింకొని మద్దతు ధర పొందాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ కు రూ.7550 తో కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపతి రెడ్డి, టిడిపి నాయకులు ఈర్ల. వెంకటయ్య, కాళంగి. శ్రీనివాసులు, జనసేన పార్టీ నాయకులు గుంటు.రత్నకుమార్, చేతుల శ్రీనివాసులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించి అధిక దిగుబడి పొందాలి





**అర్ధవీడు, పెన్ పవర్, మార్చి 26**

రైతులు భూసార పరీక్షలు చేయించి అధిక దిగుబడి పొందాలని మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ అన్నారు. బుధవారం అర్ధవీడు రైతు సేవా కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ వారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరింగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు సోదరులందరు భూసార పరీక్షల కొరకు మట్టి నమూనాను సేకరించు విధానం గురించి వివరించడం జరింగింది. భూసార పరీక్షల ద్వారా వివిధ రకాల పోషకాలు స్థాయి ,చౌడు, లవణ శాతం వంటి 12 రకాల పరీక్షలు ఉచితంగా చేసి రైతులకి కార్డు రూపంలో ఇవ్వడం జరుగుతుందని, ఈ ఫలితాల ఆధారంగా రైతులు ఎరువుల వాడకం చేపట్టడం వలన భూసారాన్ని పెంచుకుంటూ రసాయన ఎరువుల వాడకం పై అనవసరపు ఖర్చు తగ్గించొచ్చు అని తెలియజేసారు. అదే విదంగా వివిధ పచ్చి రొట్ట ఎరువులు ఏ పంటలకు ఏ పచ్చిరొట్ట ఎరువు వాడాలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ డి. వి. మౌనిక మరియు రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నమయ్య 522వ వర్ధంతి సభ

### - అలరించిన అన్నమయ్య సంకీర్తనా విభావరి



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 26**

తొలి తెలుగు వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమయ్య 522 వ వర్ధంతి సభ శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరం లోని అన్నమయ్య విగ్రహ సన్నిధి లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ. మురళీ కృష్ణ మాట్లాడుతూ కలియుగ దైవంశ్రీ వేంకటేశ్వరుని 32వేల సంకీర్తనలతో సేవించి తరించిన పరమభాగవత శిఖామణి అన్నమయ్య అని శ్లాఘించారు. దాదాపు 600 అన్నమయ్య కీర్తనలను స్వర కల్పన చేసి అన్నమయ్య మానస పుత్రుడైన శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ సంగీత సాహిత్య సేవా అజరామరమని పేర్కొన్నారు. ప్ర ర సం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ.. అన్నమయ్య విరచిత సంకీర్తనలు లలితసుమధురమై తెలుగు సాహితీ రంగాన స్థిరమై నిలిచాయన్నారు. గరిమెళ్ళ వారి మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటు అని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు తూనుగుంట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ.. అన్నమయ్య గొప్ప సామాజిక దార్శనికుడు అని శ్లాఘించారు. కార్యక్రమం లో భాగంగా దేవస్థాన అర్చకులు శ్రీ సుధాకర్ స్వామి అధ్యర్యంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. సాం స్కృతిక కార్యక్రమాలలో భాగంగా జరిగిన సంగీత విభావరిలో గాయకులు మా మూర్తి గుర్రం కృష్ణ బదరీ రంగనాథ్ ఆకుల శ్రీను చిన్ని కృష్ణ వేంకట సుబ్బయ్య తదితరులు ఆలపించిన కీర్తనలు అలరించాయి. కార్యక్రమములో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్.ఆర్. ప్రసాద రావు, డి. ప్రసన్న కుమారి, పి. జానకి రామ్, ఒ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగినది.

## కందులకు రూ 7550/- శనగలకు రూ5650/-ల ప్రభుత్వం మద్దతు ధర

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

రైతులు ఆరుగాలం కష్టించి, అధిక పెట్టుబడులు పెట్టి పండించిన కందులకు , శనగలకు ప్రయివేట్ వ్యక్తులు సరైన ధర చెల్లించి కొనుగోలు చేయకపోవటం గమనించిన ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఈ రెండు పంటలకు మద్దతు ధర ప్రకటించిందని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ముండ్లపాడు-1 ముండ్లపాడు-2 (బురుజు పల్లి)రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కందులకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 7550/- క్వింటా , శనగలు మద్దతు ధర రూ. 5650/- క్వింటా అని తెలియజేస్తూ, ప్రైవేట్ మార్కెట్ ధర కందులకు , శనగలకు తక్కువగా ఉన్నందున రైతులు మద్దతు ధరకు అమ్ముకొనుటకు ఏపీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతులు అమ్మదలచినవి సీఎం యాప్ నందు అమ్ముకుంటామని నమోదు చేసుకోవాలన్నారు . కాకుండా సబ్సిడీతో పివిసి పైపులు, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, 9 చెక్కల గొర్లు సబ్సిడీలో రైతులకు అందించడం



జరుగుతుందన్నారు. కా కావలసిన రైతులు గ్రామ రైతు సేవా కేంద్రంలో మీ పేర్లను నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు రవి చంద్రుడు, కిరణ్మయి , రైతులు పాల్గొన్నారు.


## అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 26**

కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మూడోరోజు దివ్యాంగులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించడం జరిగిందని ఒంగోలు ప్రాజెక్టు సిడిపిఓ కెవి ఫణిరాజ కుమారి అన్నారు. నగర పరిధిలోని పేర్నమెట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఒంగోలు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు కేంద్రాలలో తీసుకోవలసిన మెలకువలతో పాటుగా తల్లులకు బాలింతలకు గర్భవతులకు చిన్నవాళ్లకు పౌష్టికాహారాన్ని అందించటంతో పాటుగా మెరుగైన విద్యను అందించాలని లక్ష్యంతో ఈ శిక్షణ మూడు రోజులపాటు ఇవ్వటం జరిగిందని ఆమె తెలిపారు. దివ్యాంగుల పిల్లల కోసం అంగన్వాడీ ప్రోటోకాల్ కార్యక్రమం, చేరిక హక్కు పై సమూహ చర్చ కార్యక్రమం, సమ్మిళిత వ్యూహాలు పై చర్చించుకోవడం జరిగిందని తెలిపారు. మూడు రోజులపాటు అంగన్వాడీ కార్యకర్తలు అనేక రకాల విషయాలపై శిక్షణ తీసుకోవడం జరిగిందని ఈ శిక్షణ తీసుకోని అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు వారి యొక్క కేంద్రాలలో పిల్లలకు తల్లులకు గర్భవతులకు బాలింతలకు మంచి పోషక విలువలతో కలిగినటువంటి ఆహారాన్ని అందించడంతో పాటుగా విద్యపై అవగాహన కలిగించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అమూల్య, సూపర్వైజర్లు జి రమాదేవి, ఎం అనురాధ, కే ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఇఫ్తార్ విందు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 25**

రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేయడమైనది. అందులో భాగంగా ప్రకాశం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒంగోలులోని గురువారం సాయంత్రం 5.00 గంటలకు ఒంగోలులోని గుంటూరు రోడ్డు లో గల పాటిబండ్ల అంజని గోపాలస్వామి కన్వెన్షన్ సెంటర్ (పిఏజి), నందు ఇఫ్తార్ విందు ను ఏర్పాటుచేసినట్లు డిప్యూటీ కలెక్టర్.. జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి జె.పార్థసారథి ఒక ప్రకటన లో తెలిపారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ముస్లిం.. మైనారిటీ సోదరులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్




**పొదిలి, పెన్ పవర్, మార్చి 26**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ చెప్పారు బుధవారం నాడు మండలం లోని ఉప్పలపాడు గ్రామంలో కందులు, సెనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన కందులు, శనగలను కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు మధ్యవర్తులు దళారుల మాటలు నమ్మి తక్కువ ధరలకు పంట ఉత్పత్తులను విక్రయించుకొని నష్టపోవద్దని ఆయన రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు గ్రామ సర్పంచ్ ఏసోబు, మాజీ సర్పంచ్, సహకార సంఘం అధ్యక్షులు ఉలవ గోపి, సొసైటీ మేనేజర్ సూర్యనారాయణ, సి ఈ ఓ అంబటి ఓబుల్ రెడ్డి, గ్రామ రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు నగర సమస్యలు పరిష్కరించాలి

## - సిపిఎం చేపట్టిన ధర్నాలో పలువురు వక్తలు





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 25**

దశాబ్దాలుగా;ఒంగోలు నగరంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, అందుకు తగినన్ని నిధులు కేటాయించాలని సిపిఎం ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేసింది. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పేదలందరికీ రెండేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని, టిడ్కో ఇళ్లను పూర్తిగావించి లబ్ధిదారులకందించాలని, నగరంలో మౌలిక వసతులు మెరుగుపరచాలనిడిమాండ్ చేశారు. ఈ నెల 7 నుంచి 17 వరకు పది రోజులు పాటు సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి ధర్నా చేపట్టినట్లు తెలిపారు. 70 శివారు కాలనీలలో పక్కా గృహాలు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, వంటి మౌలిక సమస్యలు అనేకం ఉన్నాయని; ఏకరవు పెట్టారు. దశాబ్దాలుగా నగరంలో నివసిస్తున్న పేదలకు గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు సెంటు చొప్పున 20,840 మంది లబ్ధిదారులకు పట్టాల పేరుతో పత్రాలు పంపిణీ చేసి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. తాము అధికారం చేపడితే రెండేసి సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని నమ్మబలికి అధికారం చేపట్టిన కూటమి; ఆచరణలో చర్యలు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కె రమాదేవి, జిల్లా కమిటీ సభ్యులు పి కల్పన, నగర కమిటీ సభ్యులు ఎస్డి హుస్సేన్, జి ఆదిలక్ష్మి, సీనియర్ నాయకులు దామా శ్రీనివాసరావు, నగర నాయకులు టి మహేష్, ; నగరంలోని పలు డివిజన్లకు చెందిన స్థానికులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పార్టీ ప్రతినిధులు జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు వినతి పత్రం అందించారు. చివరగా మునిసిపల్ కార్మికుల సమస్యలు ఇతర సమస్యలపై కలెక్టర్ కార్యాలయం నుంచి మునిసిపల్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి మునిసిపల్ కమిషనర్ డాక్టర్ ఎం వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందించారు.

## ఖాజానాయబ్ రసూల్ కుటుంబాన్ని పరామర్శించి గంగసాని.





**పామూరు, పెన్ పవర్, మార్చి26.**

ప్రతి కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుందని పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీకి చెందిన సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మండల నాయకులతో కలిసి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం ఆయన కుమారుడు సయ్యద్ ఫయాజ్ కు జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య చేతుల మీదుగా రూ5.000/- ఆర్థిక సహాయన్ని అందచేశారు. ప్రతి కార్యకర్తకి పార్టీ, మేమూ అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, జొన్నలగడ్డ గోవిందయ్య, బిసి సెల్ చెనికల శ్రీను, ఎస్సీ సెల్ తాతపూడి రాము, క్రిస్టియన్ మైనారిటీ ఏండ్లురి సాల్మాన్, విద్యార్థి విభాగం కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం షేక్ భార షరీఫ్, పోతుల రమేష్, మన్నేం మాధవ రావు, పాలేటి ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు,షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ ఖాజావలి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దులూరి మహేష్,బైరెడ్డి లక్ష్మీరెడ్డి, పోలేంరెడ్డి, వెంకటేశ్వర్లు, సాల్మన్ పరామర్శించిన వారిలో వున్నారు.

## పూనూరి ప్రకాశంను ఆర్థిక సహాయం చేసిన గంగసాని హుస్సేన్ రెడ్డి



**పామూరు,పెన్ పవర్,మార్చి26**

మండలలోని వగ్గంపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు పూనూరి ప్రకాశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కారణంతో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం మండల నాయకులతో కలిసి పూనూరి ప్రకాశంను పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు రూ.5.000/- ఆర్థిక సహాయన్ని అందచేశారు. గంగసాని హుస్సేన్ రెడ్డి తో పాటు జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, బిసి సెల్ చెనికల శ్రీను, ఎస్సీ సెల్ తాతపూడి రాము, క్రిస్టియన్ మైనారిటీ ఏండ్లురి సాల్మాన్,పార్టీ ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, విద్యార్థి విభాగం కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం షేక్ భార షరీఫ్, పోతుల రమేష్,మన్నేం మాధవ రావు, పాలేటి ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ ఖాజావలి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దులూరి మహేష్,బైరెడ్డి లక్ష్మీరెడ్డి, పోలేంరెడ్డి, వెంకటేశ్వర్లు,సాల్మన్,లాభాను, జాన్, ఏసుపాదం, ఎలైజర్, కొండలరావు, ఇశ్రాయేలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## పొదిలిలో నీటి సమస్య పరిష్కరించాలని

# కోరుతూ సిపిఎం ధర్నా





**పొదిలి, పెన్ పవర్, మార్చి 26**

పొదిలి నగర పంచాయతీలో వెంటనే నీటి సమస్య పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద సిపిఎం కు చెందిన నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన జిల్లా సిపిఎం నాయకులు ఎం రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయతీ పరిధిలో నేటి సమస్య ఎక్కువగా ఉందన్నారు ఇందువల్ల పేద వర్గాలు పలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు దాదాపు 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఎన్ ఏ పి, బుగ్గ చలం నీటి పథకాలు పెరిగిన ప్రజల నీటి అవసరాలకు ఏమాత్రం సరిపోవటం లేదని రమేష్ ఆక్షేపించారు అంతేగాక ఆయా పథకాలకు చెందిన నీటి సరఫరా పైపులు తుప్పు పట్టి, పగిలిపోతున్నాయని అయినప్పటికీ పట్టించుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం మంచి పద్ధతి కాదన్నారు పొదిలి పెద్ద చెరువును సమ్మర్ స్టోరేజ్ బ్యాంకు గా మార్చే పథకం ఇప్పటివరకు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు ఆ పథకం కేవలం రాజకీయాలకే పరిమితమైందని, రాజకీయ నాయకులు ఓట్లు దండుకునేందుకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని రమేష్ తీవ్రంగా విమర్శించారు ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పొదిలి నగర పంచాయతీలో నీటి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు అనంతరం పొదిలి మునిసిపల్ కమిషనర్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి బాల నర్సయ్య, జి నరసింహారావు, ఆర్ తిరుపతయ్య, ఏ శ్రీనివాసులు, ఎం సుబ్బారావు, వడ్డే ఆనంద్, వి అనిత, అంజమ్మ, మల్లేశ్వరి, రాజు, భార్గవ్, వడ్డే నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మట్కా జూదరులకు కౌన్సిలింగ్ అర్బన్ సీఐ సురేష్



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

మట్కా జూదరులకు బుధవారం నాడు గిద్దలూరు అర్బన్ సీఐ కె సురేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. మట్కా జూదం ఆడినా , ఆడించినా, కఠిన చర్యలు తప్పవని, జూదమాడి జైళ్లపాలు అయి మీ కుటుంబాలను వీధుల పాలుచేయవద్దన్నారు. ప్రస్తుతం చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు . అట్లే బెట్టింగులు పెట్టేవారు , పెట్టించేవారు శిక్షాహర్హు లని పేర్కొన్నారు. బెట్టింగుల వలన ఎంతోమంది మృత్యువాత పడ్డారని ,వారి కుటుంభాలజీవితాలు వీధిల పాలైన ఉదంతాలున్నాయని , జూదాల జోలికి వెళ్ల వద్దని సీఐ సురేష్ హెచ్చరించారు . జూడాలపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రం


**పామూరు,పెన్ పవర్,మార్చి26.**

ప్రయాణికులకు మరియు పాదరక్షకులకు దాహం తీర్చేందుకు దాతలు చలివేంద్రన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని డిపో సెక్రటరీ జగదాబి మాల్యాద్రి అన్నారు.బుధవారం పాబోలు జుయాలర్స్ సహకారంతో పాబోలు వెంకటేశ్వర్లు, పాబోలు శేషగిరి జ్ఞాపకార్థం వారి కుమారులు పాబోలు రమేష్ ఆధ్వర్యంలో కనిగిరి డిపో మేనేజర్ షాహిన బేగం ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో చలివేంద్రన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పాబోలు రమేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదాబి మాల్యాద్రి మాట్లాడుతూ ప్రయాణికులకు మరియు పాదరక్షకులకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు జగదాబి మాల్యాద్రి దాతలకు కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ త్రి వెంకట్రావు, కార్గో మహేష్, ఎం. ఎఫ్. ప్రసాద్ రావు, కంట్రోలర్ టిడిపి నాయకులు నర్సింగ్ సాంబయ్య, పారా వెంకటేశ్వర్లు, వరికూటి నర్సింహా రావు, శివ, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మతమార్పిడి అరాచకాలను హిందువులు సంఘటితంగా ఎదుర్కోవాలి

### దక్షిణ మధ్య క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న..



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

దేశంలో జరుగుతున్న మతమార్పిడులను హిందువులు సంఘటితంగా ఎదుర్కోవాలని దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాగరణ ప్రముఖ అమరలింగన్న పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలోని విట్టాసుబ్బారత్నం కళ్యాణ మండపంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమరసతా సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. చరిత్రలో హిందూ సమాజం అనేక రకాల దాడులను ఎదుర్కొని నిలబడిందని, అనేక మతాలు దాడులను ఎదుర్కోలేక చరిత్ర నుండి నిష్క్రమించాయని పేర్కొన్నారు . మానవ జీవనంలో ఎటువంటి శాస్త్రీయ దృక్పథం లేని, జీవన విలువలు లేని మతాల వారు హిందువులను ప్రలోభాలకు గురి చేస్తుంటే సాటి హిందువులు చూస్తూ మిన్నకుండటం వలన హిందూ సమాజం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఎక్కడైతే హిందువుల సంఖ్య తగ్గుతుందో ఆప్రాంతాలలో పాషాండ మతాల పెఢధోరణులకు , హింసకు, హిందువుల ఆస్తుల దురాక్రమణలు జరుగుతున్నాయని, చరిత్రలో అనేక దృష్టాంతాలు ఉన్నాయన్నారు. హిందువులు తమ ధర్మం పట్ల జాగృతం కావాలన్నారు. ధర్మానికి హాని జరుగుతుంటే దేవుడు వచ్చి రక్షించడని, వాటిని ఎదుర్కోవాల్సిన బాధ్యత మనదేనన్నారు. హిందూ సమాజంలోని అన్ని కులాలు సమానమే అని ఏ కులము ఎక్కువ తక్కువ కాదన్నారు. ప్రతి కులంలో దైవత్వాన్ని సిద్ధింపచేసుకుని ధర్మం కోసం జీవితాలను త్యాగం చేసిన త్యాగధనులను ఆదర్శంగా తీసుకోవాలని సోదాహరణంగా వివరించారు. హిందువులు తమ ధర్మాన్ని కాపాడుకునేందుకు సమయం, ఆర్థిక చేయూత నివ్వాలని, హిందూత్వ రక్షణ కోసం పనిచేసే సంఘాలతో కలిసి పనిచేయాలన్నారు. ప్రకాశం జిల్లా ఎస్ ఎస్ ఎఫ్ సంయోజక్ ఎస్.వి.కృష్ణారావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మాజీ సైనికోద్యోగి ఎన్.లక్ష్మీరంగయ్య, ఎస్ఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రముఖ్ కొండారెడ్డి, జిల్లా మహిళా ప్రముఖ్ ఏనుగుల పద్మావతి, గిద్దలూరు ఖండ సంయోజక్ సెట్లం విజయకుమార్ , బిజెపి నాయకులు అప్పిశెట్టి ఉదయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి అన్ని విధాలా సాధ్యం

### పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు కుద్దూస్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, మార్చి 26**

తెలుగు దేశ ప్రభుత్వంతోనే అన్ని విధాల అభివృద్ధి సాధ్యపడుతుందని పొదిలి నగర పంచాయతీ విభాగపు తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు ముల్లా కుద్దూస్ చెప్పారు బుధవారం నాడు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మార్కాపురం శాసనసభ్యు లు కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం గుర్తింపు కార్డులను ఆయన బూత్ కన్వీనర్లకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మాజీ సర్పంచ్ కాటూరి వెంకటనారాయణ ప్రతాప్, జ్యోతి మల్లికార్జున, దివ్వెల మురళి, షేక్ గౌస్ బాషా, షేక్ అల్లా బకాష్, ముని శ్రీనివాసులు, ముల్లా జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేద వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ పుండరీకాక్షరావు, మంజూర్ అహ్మద్





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 26**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని అరివేముల గ్రామంలో గల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ పుండరీకాక్షరావు, ఫార్మఫిస్ట్ షేక్ మంజూరు అహ్మద్ సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరివేముల గ్రామమునందు గల ప్రభుత్వ ఆయుర్వేద దిస్పేంసరీ 15 సంవత్సరాలుగా పాత భవనం నందు నిర్వహించుచున్నాము కానీ 2023 సంవత్సరంలో దిస్పేంసరీ నీ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరముగా ప్రభుత్వము అప్ గ్రేడ్ చేసి ఆధునిక కాలానికి అనుగుణంగా అత్యాధుక వసతులు కల్పించారు ప్రస్తుతము ఆసుపత్రిని చుట్టుపక్కల గ్రామాలైన అరివేముల, చెర్లోపల్లి, జగం వారి పల్లి, చింతలపాలెం గ్రామ ప్రజలు మాత్రమే వినియోగించుకొని లబ్ధి పొందుతున్నారు. ఆయుర్వేద వైద్యశాలలో అనేక రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు దీర్ఘకాలికంగా ఉన్న మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి, గ్యాస్ ట్రబుల్, చర్మ వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులు, జలుబు, దగ్గు మొదలగు వ్యాధులకు ఉచితముగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండటానికి ఎలాంటి చర్యలు చేపట్టాలననే విషయాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, సైడ్ ఎఫెక్ట్ లు ఉండవని అన్నారు చంద్రశేఖరపురం మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విధినిర్వహణలో గుండెపోటుతో ఏ ఎన్ ఎమ్ మృతి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

రాచర్ల మండలం యడవల్లి సచివాలయంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. యడవల్లి గ్రామ సచివాలయంలో ఏ ఎన్ ఎమ్ గా పని చేస్తున్న నల్లబోయిన శ్రీవల్లి విధినిర్వహణలో ఉండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలి పోయింది. వైద్య శాలకు తరలించే లోగానే శ్రీవల్లి తుదిశ్వాస విడిచింది. దీంతో సచివాలయం సిబ్బంది లో విషాదం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోలీస్ స్టేషన్‌కు సీసీ కెమెరాలు బహుకరించిన టిడిపి నాయకులు నంది శ్రీను

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ కు టిడిపి నాయకులు నంది శ్రీనివాసులు బుధవారం సీసీ కెమెరాలు బహుకరించారు. అసాంఘిక కార్యకలాపాలు చెక్ పెట్టేందుకు సిసి కెమెరాలు, డ్రోన్ ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ దామోదర్ ఇటీవల దాతల సహకారాన్ని కోరారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు నంది శ్రీను ఎస్పీ దామోదర్ పిలుపుకు ఆకర్షితులై 10 సీసీ కెమెరాలను గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ కు బుధవారం అందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టే అవకాశం ఉందని సీఐ సురేష్ అన్నారు. అర్బన్ పోలీస్ స్టేషన్ కు 40 వేలు విలువచేసే సీసీ కెమెరాలు అందించిన నంది శ్రీనును సీఐ సురేష్ అభినందించారు.




# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం.

ప్రజలు అందజేసిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి.

వేసవిలో తాగునీటి ఎద్దడి విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలి.

కొమరోలు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.






**కొమరోలు పెన్ పవర్ మార్చి 26**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా దర్బార్ ఆశయమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కొమరోలు లోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఆ కార్యక్రమానికి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి అధ్యక్షత వహించగా, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి, కొమరోలు మండలాధ్యక్షురాలు కామూరి అమూల్య, కొమరోలు మండలం టిడిపి సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు అధికారులు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సన్మానించారు. అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ,సంక్షేమమే రెండు కళ్ళుగా భావించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, విపరీతమైన అప్పులు చేసి ఖజానాను లూటీ చేసి వెళ్లారని, దాదాపు 10 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులు మిగిల్చి వెళ్లారని ఆయన విమర్శించారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ,ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి సుపరిపాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు .ఇప్పటికే మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని ,మూడువేల రూపాయలు ఉన్న సామాజిక పెన్షన్ 4వేలకు పెంచి ఆదుకుంటున్నామని ,అంటూ వచ్చే జూన్ నాటికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు చొప్పున తల్లుల



ఖాతాలో జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ,అంతేకాక రైతులకు సంవత్సరానికి ?20,000 ఆర్థిక సహాయాన్ని అందించేందుకు రాష్ట్ర నిర్ణయించినట్లుగా ఆయన తెలిపారు .ఒక వైపు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, మోయలేని అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజలకి ఇచ్చిన వాగ్దానాల మేరకు హామీలన్నింటినీ నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అంటూ, కొమరోలు మండలంలో రోడ్ల అభివృద్ధికి కోటి 20 లక్షల రూపాయలు మేరా మంజూరు చేయించి రోడ్లను అధునాతనంగా నిర్మించామన్నారు. గేదెల షెడ్లు, ఫారం పాంట్స్ మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలనే ఆశయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని అమలు చేసి ఎమ్మెల్యేలను ప్రోత్సహిస్తున్నారని ఆయన వివరించారు, ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ,తాను ప్రతి 15 రోజులకొక పర్యాయం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. .మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కొమరోలులో ప్రజా దర్బార్ నిర్వహించడం అభినందనీయం అని అంటూ గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేనివెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ,,అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసి పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు .గిద్దలూరు నియోజకవర్గంలో గతంలో అభివృద్ధి జరగలేదని, అయితే ముత్తుముల అశోక్ రెడ్డి శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటినుంచి గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నదని ఈ తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల నుంచి ఆదరణ పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు .ప్రజా దర్బార్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలపై శాసనసభ్యులు అశోక్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. వాటిని ఆయన క్షుణ్ణంగా చదివి సంబంధిత అధికారులను పిలిపించి సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య లేకుండా అవసరమని చర్యలు తీసుకోవాలని గ్రామాలలో ఏర్పడే తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు నిధులు కొత్త ఏర్పడిన సందర్భంలో గ్రామపంచాయతీ నుంచి లేదా మండల పరిషత్ నుంచి నిధులు తీసుకొని ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. అవసరం వస్తే తాను జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు .ఆ కార్యక్రమంలో ఎంపీడీవో మస్తాన్వలి విద్యుత్ శాఖ ఏడి శేషగిరిరావు ఏఈ శ్రీనివాసరావు హౌసింగ్ డిఈ ఖదీర్ భాష కృష్ణారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ శ్రీనివాస కుమార్ ఎంఈఓ 2 బొర్రా వెంకటరత్నం కొమరోలు రాజుపాలెం వైద్యాధికారులు చైతన్య దీపక్ హసీనా ఆరా తోపాటు పలు శాఖల అధికారులు గ్రామ సచివాలయాల కార్యదర్శులు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు. శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పర్యటన ప్రజా దర్బార్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొమరోలు ఎస్సై నాగరాజు తమ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోండి

హెల్మెట్ రక్షణ కవచంలా పనిచేస్తుంది -ఐ ఎస్ ఐ మార్క్ హెల్మెట్లనే వినియోగించాలి.

హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి 1000 రూపాయల జరిమానా.

రోడ్డు నిబంధనలను ,పోలీసు వారి సూచనలను పాటిస్తూ ప్రయాణాలు చేయాలి.

హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించిన కొమరోలు ఎస్సై నాగరాజు.



**కొమరోలు పెన్ పవర్ మార్చి 26**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని కొమరోలు ఎస్సై జె నాగరాజు వాహనదారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కొమరోలు గ్రామం వెలుపల ఎడమ కళ్ళు క్రాస్ రోడ్డు సమీపంలో బుధవారం నిర్వహించిన వాహనాల తనిఖీ లో భాగంగా ఎస్ఐ నాగరాజు వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ రక్షణ కవచంగా పనిచేసే రోడ్డు ప్రమాదాల సందర్భంలో వ్యక్తుల ప్రాణాలను కాపాడుతుందని ఆయన చెప్పారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదాల గురైన అనేకమంది వ్యక్తులు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలకు తీరని మానసిక క్షోభను మిగిలించారని అన్నారు .అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. హెల్మెట్లు కూడా నాసి రకానికి చెందినవి కాకుండా ఐఎస్ఐ మార్కు గల హెల్మెట్లను కొనుగోలు చేసి వినియోగించాలన్నారు .సుమో, జీపు, కార్లలో ప్రయాణించే వారు డ్రైవర్ తో పాటు ముందు సీట్లో కూర్చున్న ప్రయాణికులు కూడా బెల్టు ధరించాలన్నారు. ఇక రోడ్డు నిబంధనలను పాటిస్తూ, పోలీసు వారి సూచన సలహాలను అనుసరిస్తూ సురక్షిత ప్రయాణం చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్ఐ నాగరాజు వాహనదారులకు ప్రయాణికులను కోరారు. ఆ కార్యక్రమం లో పలువురు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సోమిరెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి జన్మదిన శుభాకాంక్షలు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 26**

టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు,మాజీ మంత్రి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపిక ను అందజేశారు.





# ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణ -ఏపీవో వి. శ్రీనివాస్ నాయక్

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 26**

చంద్రశేఖరపురం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణ తరగతులను ఏపీవో వి. శ్రీనివాస్ నాయక్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం ఫండ్స్, ఇంకుడు గుంతలు, పూడికతీత, హార్టికల్చర్ వివిధ పనులను చేపట్టాలని సూచించారు ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కోరిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించి పనులకు తగ్గట్లు కూలీలు అందించాలన్నారు ఉపాధి హామీ పనులను నిర్నిత కాల వ్యవధిలో పూర్తి చేసి మండలం నకు మంచి పేరు తీసుకురావడానికి సహకరించాలని కోరారు ఉపాధి హామీ చట్టం సహాయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు మేట్లు సహకరించాలని కోరారు మండల పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీలలో చేపట్టవలసిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించామని వీటిని చేపట్టేందుకు అంచనాలను వేసి పనులు ప్రారంభించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఒకరి పేరు మీద మరొకరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు ప్రస్తుతము శిక్షణ పొందిన మేట్లు పనుల నిర్వహణలో అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని



# మైనార్టీ సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం కట్టుబడి ఉంది

### సోదర భావాన్ని పెంపొందించేవి ఇఫ్తార్ విందు

### ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి







**పామూరు,పెన్ పవర్,మార్చి26.**

మానవతా విలువలతో మనిషి మహోన్నతుడిగా మారాలన్నదే ఉపవాసాల అసలు ఉద్దేశ్యం తమ జీవిత సౌదాల్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపయోగపడే సాధనమే ఉపవాస వ్రతం అని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఇరువురు రోడ్డులో పెద్ద మజీద్ పక్కన గల ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెదేపా నాయకులు యారవ శ్రీనివాసులు, బొల్ల నరసింహారావు, బైరెడ్డి జయరామిరెడ్డి, బీజేపీ నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేనా నాయకులు యలమందల రహీముల్లా కూటమి నాయకులతో కలిసి రోజా సమయానికి అక్కడికి చేరుకొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక దువా లో పాల్గొని బుధవారం నాటి ఉపవాస ముస్లిం సోదరులకు ఖజ్జురం, పండ్లు లను తినిపించి ఉపవాస దీక్షను విరమింపచేశారు. వారితో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పండుగలు ఏమైనా అందరం కలిసికట్టుగా చేసుకుంటేనే బాగుంటుందన్నారు. 30 రోజుల పాటు ఉపవాస దీక్షను చేస్తున్న ముస్లిం సోదరులకు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నానుడిని అందరూ అలవర్చుకుంటే బాగుంటుందని శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేక్. హాజీ, షేక్. గౌస్ బాషా, షేక్. శంషూర్, షేక్.మాచర్ల రెహమాన్, షేక్. మొబిన మౌలాలి, ఆర్ ఆర్ రఫీ, సయ్యద్.అమీర్ జాన్, షేక్.ఖాజా రహంతుల్లా, షేక్.ఖాజా మస్తాన్, షేక్.రసూల్(కావేరి), యాలమందల అశ్లీం, షేక్. సుభని సయ్యద్ ఖాదర్ బాషా, షేక్.బాదుల్ల, సింగంపల్లి హాజీ మస్తాన్, మన్యం రమణయ్య, పువ్వాడి వెంకట్ చౌదరి, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, షేక్ సంధాని, ఏడుకొండలు, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, డీ. వి. మనోహర్, పాలపర్తి రమణయ్య, నర్సింగ్ సాంబయ్య, శేషం మోషే, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలి

### దర్శి డివైఎస్పీ లక్ష్మీనారాయణ






**పొదిలి, పెన్ పవర్, మార్చి 26**

శాంతి భద్రతల పరిరక్షణ తో పాటు నేర నియంత్రణ లక్ష్యంగా పోలీసులు పనిచేయాలని దర్శి డి వై ఎస్ పి బి లక్ష్మీనారాయణ చెప్పారు బుధవారం నాడు వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన పొదిలి పోలీస్ స్టేషన్ ను తనిఖీ జరిపారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ వివేమనలను అడిగి తెలుసుకున్నారు నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని డి.ఎస్.పి లక్ష్మీనారాయణ పోలీసు అధికారులను కోరారు స్టేషన్ రికార్డులను పరిశీలించిన డి.ఎస్.పి లక్ష్మీనారాయణ సంతృప్తి వ్యక్తం చేశారు.

# పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు పుణ్యఫలం

### ప్రముఖ వ్యాపారవేత్త గంట రమణయ్య





**పామూరు,పెన్ పవర్,మార్చి26.**

రంజాన్ మాసం ముస్లీం సోదరులకు ఎంతో భక్తిపూర్వకమైన పవిత్రమయిన పండుగని, ముసల్మాన్ సబ్ భాయోకో అల్లా ఆశీస్సులతో రంజాన్ ఫలాలు అందాలని ప్రముఖ పారిశ్రామికవేత్త గంట రమణయ్య అన్నారు. రంజాన్ ఉపవాసదీక్షల సందర్భంగా పట్టణం లోని పెద్ద మజీద్ లో బుధవారం తెల్లవారుజామున ముస్లీం సోదరులకు సహేరి విందును ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా గంట రమణయ్య మాట్లాడుతూ శుభప్రదమైన రంజాన్ పవిత్ర మాసంలో ఇస్లాం విధిగా వేకువ జాముకు ముందే ఉపవాస దీక్ష చేపడతారు. ప్రవక్త మొహమ్మద్ ఆచరణను పాటించి నియమ నిబద్ధతగా అల్లాహ్ ను ఆరాధించి దీక్షను విరమించే సమయమే ఇఫ్తార్ సమయం. 'ఓ అల్లాహ్, నీ కోసమే నేను ఉపవాసం ఉన్నాను. నా మీద విశ్వాసం నమ్మకం ఉంచాను. నీవు అనుగ్రహించిన అన్నపానీయాలతో ఉపవాసం విరమిస్తున్నాను.' అని చేసే దుఆకు అల్లాహ్ అంగీకారం లభిస్తుంది. తదుపరి కుటుంబ సమేతంగా కాని, సామూహికంగా మసీదుల్లో కాని ఇఫ్తార్ భోజనం చేస్తారని గంట రమణయ్య అన్నారు.

# బడి రాత్ కు ముస్తాబైన జామియా మసీద్

### విద్యుత్ దీపకాంతులతో మెరిసిన మసీద్

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 26**

గిద్దలూరు పట్టణంలోని జామియా మసీద్ బడిరాత్ వేడుకలకు సుందరంగా ముస్తాబయింది. గురువారంనాడు బడిరాత్ వేడుకలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో మసీదును విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. మసీద్ మినార్లు విద్యుత్ దీపకాంతులతో వెలుగులు విరజిమ్మతున్నాయి. గురువారంనాడు మసీదులో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి జాగరణ చేస్తారు. రంజాన్ పండుగకు ముందు బడిరాత్ వేడుకలు నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు , దానధర్మాలు చేసి అల్లాహు పట్ల భక్తి ప్రపత్తు లు చాటుకుంటారు.



# అంతర్జాతీయ సెమినార్ కు హాజరైన ఏ.కే.యూ ఆక్వా కల్చర్ విద్యార్థులు

**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం మార్చి 26**

నెల్లూరు నగర సమీపంలో ఉన్న విక్రమ సింహపురి యూనివర్శిటీ నందు బుధవారం డిపార్టుమెంటు ఆఫ్ మెరైన్ బయాలజీ ఆద్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సెమినార్ కు స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన ఆక్వా కల్చర్ డిపార్టుమెంటు విద్యార్థులు హాజరయ్యారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి సూచనల మేరకు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు, యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు తదితరుల సహాయ సహకారాలతో విద్యార్థులు ఈ సెమినార్ కు హాజరై పలు పరిశోధక పత్రాలను సమర్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఆక్వా కల్చర్ విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ బి సురేష్, డాక్టర్ అశ్వర్థ నారాయణ తదితరుల ఆద్వర్యంలో ఆక్వా కల్చర్ విభాగం నందు మొదటి సంవత్సరం చదువుతున్న పలువురు విద్యార్థులు ఈ అంతర్జాతీయ సెమినార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వివిధ అంశాల మీద ఉపన్యాసకులు ఇచ్చిన ప్రసంగాలను, సుధీర్ఘ ఉపన్యాసాలను విని ఆనందించడం జరిగింది. నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున అంతర్జాతీయ స్థాయి సెమినార్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యార్థులకు సువర్ణావకాశం కల్పించిన




వి.సి ప్రొఫెసర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు లకు విద్యార్థినీ విద్యార్థులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంతర్జాతీయ సెమినార్ కార్యక్రమానికి ఇతర దేశాలకు, రాష్ట్రాలకు చెందిన అనేక మంది ప్రతినిధులు హాజరు కాగా, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం.శ్రీనివాసరావు ప్రారంభోపన్యాసం చేశారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

### డి.ఎల్.పి.ఓ. హనుమంతరావు



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 26**

గ్రామపంచాయతీలో ప్రణాళిక బద్ధమైన కార్యచరణతో అభివృద్ధి సాధ్యమవుతుందని డిఎల్పిఓ హనుమంతరావు పేర్కొన్నారు చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు గ్రామపంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు జి పి డి పి (గ్రామపంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు అనంతరం గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూలు గడువులోపు లక్ష్యాలను పూర్తిచేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్






**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 26**

పొలం ఉన్న ప్రతి రైతు గుర్తింపు సంఖ్య ను రైతు సేవా కేంద్రం అధికారులు ద్వారా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రకాల డి పట్టా, అసైన్మెంట్ భూములకు రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వడం జరిగిందని అన్నారు. కందులు మద్దతు ధర క్వింటకి 7550 /- రూపాయలు గా ప్రభుత్వం వారు ప్రకటించడం జరిగిందని రైతులు మద్దతు ధర కంటే తక్కువ అమ్ముకోవద్దని తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని ఉప్పలపాడు మరియు అరివేముల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలో సాగు చేసినటువంటి వరి పంటను పరిశీలించడం జరిగింది. అనంతరం రైతుల తోటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ కంది పంటకు మద్దతు ధర 7550 రూపాయలు క్వింటాకు ప్రకటించడం జరిగిందని కావున రైతులు ఎవరు దళారులకు తక్కువకు అమ్ముకోవద్దని తెలియజేశారు పెద్ద గోగులపల్లి గ్రామంలో ని రైతు సేవ కేంద్రం నందు కందులు కొనుగోలు సెంటర్ ఓపెన్ చేసినట్లు తెలియజేశారు. ఈ కందులు కొనుగోలు ఏపీ మార్కెడ్ మరియు నాఫెడ్ ఆధ్వర్యంలో పిఏసిస్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు అయి ఉండవలెనని తెలియజేశారు. పంట నమోదు అయినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే పొలం ఉన్నటువంటి ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను అని తెలిపారు. వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు తెలిపారు కొన్ని రకాల పనిముట్లకు సబ్సిడీ పైన సీలింగ్ విధించడం జరిగిందని తెలియజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.వెంకట్ రెడ్డి , వి. శ్రీకాంత్ మరియు ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నీటి సమస్యలు రాకుండా ప్రణాళికను సిద్ధం చేయాలి

### ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 26**

చంద్రశేఖరపురం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఎంపీపీ మూడ మంచు వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు ఏ ఏ ప్రాంతాల్లో నీటి సమస్య ఉందని అంశాలపై చర్చించారు ఈ వేసవిలో మంచినీటి సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం

### సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 26**



ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో యల్. బ్రహ్మయ్య, ఏపీవో వి. శ్రీనివాస్ నాయక్ సమీక్ష సమావేశంను మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులపై చర్చించారు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరారు ఈ సందర్భంగా మండలంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఏపీవోను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ మండలంలో 23 పంచాయతీలుగాను ఇద్దరు టెక్నికల్ అసిస్టెంట్లు మాత్రమే ఉన్నారని అలాగే మండలంలోని 23 పంచాయితీలకు గాను 13 పంచాయతీలలో పనులు జరుగుతున్నాయని 12 పంచాయతీల్లో పనులకు వర్కులు లేవని తెలిపారు మిగతా పంచాయతీల్లో వర్కులు వచ్చిన వెంటనే ఒకటో తేదీ నుండి అన్ని పంచాయతీలలో పనులు మొదలు పెడతామని అన్నారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని పంచాయతీలలో పనులు జరిగేటట్లు చూడాలని పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను భర్తీ చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పరీక్ష కొరకు ఉచిత బోధన, ఉచిత భోజన.. వసతి

### – డి.డి. యన్. లక్ష్మా నాయక్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 26**

డిఎస్సీ పరీక్ష కొరకు షెడ్యుల్డ్ కులముల, షెడ్యుల్డ్ తెగల అభ్యర్ధులకు ఉచిత బోధన, ఉచిత భోజన, వసతి సౌకర్యములతో 3 నెలల పాటు అభ్యర్ధులు శిక్షణ పొందుటకు ప్రకాశం జిల్లాలో 182 మంది అభ్యర్ధులు, ( షెడ్యుల్డ్ కులముల అభ్యర్ధులు - 117, షెడ్యుల్డ్ తెగల అభ్యర్ధులు -65 మంది) ఎంపిక అయ్యారని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యన్.లక్ష్మా నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్ధులు కోచింగ్ సెంటర్స్ ఎంపిక చేసుకొనుటకు రెండవ విడతలో భాగంగా అవకాశం కల్పించటమైనదని తెలిపారు. ఎంపిక కాబడిన జాబితాను http://mdfc.apcfss.in వెబ్ సైట్ నందు ప్రదర్శించబడునని కావున ఎంపిక కాబడిన అభ్యర్ధులు కోచింగ్ సెంటర్స్ ఎంపిక చేసుకొను వారు http://jnanabhumi.ap.gov.in ఆన్ లైన్ వెబ్ సైట్.. http://mdfc.apcfss.in వెబ్ సైట్ ల ద్వారా ఈ నెల 28వ తేది లోపు వెబ్ కౌన్సిల్ ద్వారా కోచింగ్ సెంటర్స్ ఎంపిక చేసుకొనుటకు అవకాశం కల్పించటమైనదని లక్ష్మానాయక్ తెలిపారు. వెబ్ కౌన్సిల్ కు ఆఖరు తేది 28 గా నిర్ణయించటమైనదని తెలిపారు. మొదటి విడతలో వెబ్ కౌన్సిల్ ద్వారా కోచింగ్ సెంటర్స్ ను ఎంపిక చేసిన వారు మార్పులు చేయుటకు ఎటువంటి అవకాశం కల్పించ లేదని కావున ప్రకాశం జిల్లా లోని షెడ్యుల్డ్ కులముల, షెడ్యుల్డ్ తెగల డి.యస్సి శిక్షణ కొరకు ఎంపిక కాబడిన అభ్యర్ధులు ఈ నెల 28వ తేది లోపు వెబ్ కౌన్సిల్ ద్వారా కోచింగ్ సెంటర్స్ ఎంపిక చేసుకొనవలసినదిగా ఆయన తెలియజేశారు.

# ఆర్టీసీ బస్టాండ్ లో చలివేంద్రం ఏర్పాటు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 26:**
కందుకూరు జడ్పీహెచ్ఎస్ బాయ్స్ లో 1973-74 సంవత్సరం 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల స్నేహ బృందం ద్వారా ప్రతి సంవత్సరం మంచినీటి సరఫరా చేస్తున్నట్లుగా ఈ సంవత్సరం కూడా
మంచినీటి చలివేంద్రం కందుకూరు ఆర్టీసీ బస్ స్టాండ్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంను రిటైర్డ్ కంట్రోలర్ అచ్చుకాల పద్మారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం నకు నెల్లూరు రీజినల్ మేనేజర్,మురళీ బాబు , డిపో మేనేజర్ శ్రీనివాసరావు , అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ హనుమంతరావు, ఆర్టిసి సిబ్బంది యజదాని తదితరులు పాల్గొనినారు. 1973-74 పూర్వ విద్యార్థులు అయిన మంచిరాజు మురళీ, ముచ్చెలి. ఉమా మహేశ్వరరావు, సంధాని బాషా, గోనుగుంట సుబ్రహ్మణ్యం, తుమ్మపూడి సుబ్బయ్య, అక్కల ఉమామహేశ్వరరావు, తటవర్తి సత్యం, ఏకాంబరం. సత్యనారాయణ, ముష్టాక్ అహమద్, చలువాది సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బుర్రాను మర్యాదపూర్వకంగా కలిసిన జూపూడి

### కూటమి రాజకీయాలపై చర్చ




**కందుకూరు పెన్ పవర్, మార్చి 26:**
మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ను బుధవారం స్థానిక పామూరు రోడ్ లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మాజీ శాసన మండలి సభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకర్ రావు వ్యక్తిగత పనిమీద కందుకూరు నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక,రాష్ట్ర రాజకీయాలపై, తొమ్మిది నెలల కూటమి పాలనపై చర్చించారు. బుర్రా వెంట వైసిపి నాయకులు తోకల కొండయ్య, అప్పనబోయిన రాజేష్, ముప్పవరపు కిషోర్, విజయ్ కుమార్, తదితరులున్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి జీవితాంతం రుణపడి ఉంటామన్న బాధితులు

### 7 లక్షల ఎల్ఓసి అందజేత

### అభాగ్యుల పాలిట వరం సీఎం సహాయనిధి

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 26:**
అభాగ్యుల పాలిట ఆరాధ్య దైవంగా నారా చంద్రబాబునాయుడు నిలుస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలియజేశారు.

సోమవారం పట్టణ పరిధి నాంచారమ్మ కాలనీకి చెందిన దాసరి మధుసూదన్ రావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హాస్పటల్ లో చేరి ఉన్నారు. నాంచారమ్మ కాలని చెందిన టిడిపి నాయకులు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చేరిన విషయాన్ని, వారి ఆర్థిక స్తోమతను గురించి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దగ్గరకు తీసుకెళ్లి పరిస్థితి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆస్పత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 7 లక్షల ఎల్.ఓ.సి తక్షణమే మంజూరు చేయించి వారి భార్య జ్యోతి కి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించి పేద ప్రజల పాలిట ప్రాణదాతగా నిలుస్తున్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మేలు మరువబోమంటూ, ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు జీవితాంతం రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు అత్తంటి శివకృష్ణ, చిలకపాటి మధు, గుమ్మ శివ, చుండూరి శ్రీను, చుంచు వేణు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా

:కార్యకర్తే అధినేత ఇదీ తెలుగుదేశం పార్టీ నినాదం

:కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం సమావేశం

:ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు








**కందుకూరు పెన్ పవర్, మార్చి 26:**
తెలుగుదేశం పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి బుధవారం సాయంత్రం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట మేరకు కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యకర్తే అధినేత అనే మాటలను తెలుగుదేశం పార్టీ ఆచరణలో పెడుతోందని ఇకపై ప్రతి కార్యకర్తను కలిసి సమస్యలు పరిష్కరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన నిర్ణయం తీసుకున్నారన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలమని దేశంలో ఏ పార్టీకి లేని సంస్థాగత నిర్మాణం తెలుగుదేశానికి ఉందని అన్నారు. ఇటీవల కోటి సభ్యత్వాలతో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ప్రతి బుధవారం ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జ్ లు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారికి అండగా నిలవాలని వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారని వివరించారు.

పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో కేటాయింపులో కార్యకర్తలకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త సమర్థవంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలో అభివృద్ధి కొరకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. వార్డుల్లో ఏవైనా అభివృద్ధి కొరకు సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తానని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జిలు చిలకపాటి మధు, వడ్డెళ్ళ రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య షేక్ రఫీ, యడ్లపల్లి సుబ్బారావు, బెజవాడ ప్రసాద్, కూనం నరేంద్ర, మోదడుగు వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, షేక్ సలాం, పులి నాగరాజు, సవిడిబోయిన వెంకటకృష్ణ, తల్లపనేని రవీంద్ర, పట్టణ మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం ప్రధాన కార్యదర్శి కల్లూరి శైలజ పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇన్చార్జులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ వార్షిక బడ్జెట్‌కు ఆమోదం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 26**
ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ 2025-26 వార్షిక బడ్జెట్ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంయుక్త కలెక్టర్, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ గోపాల కృష్ణ రోణంకి, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ ఆధారిటీ సభ్యులు సూపరిటెండెంట్ ఇంజినీరు (ఆర్ - బి ), సుపరిటెండెంట్ ఇంజనీరు (యస్ పి డి సి యల్), ఒంగోలు, జిల్లా పర్యాటక శాఖాధికారి, ఒంగోలు జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్, ప్రకాశం, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, కాలుష్య నివారణ శాఖాధికారి, రీజనల్ డైరెక్టరు, టౌన్ ప్లానింగ్ గుంటూరు, ప్రత్యేక అతిథులుగా డిపిఓ, ప్రకాశం, మున్సిపల్ కమీషనర్, ఒంగోలు నగర పాలక సంస్థ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్, ఒంగోలు వారు హాజరై ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థకు సంబంధించి పలు అంశాలు చర్చించారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థకు సంబంధించిన 2025-26 వార్షిక బడ్జెట్ లోని అంశాలపై చర్చించి ఆమోదించారు. ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ లో జరుగు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి యన్ టి ఆర్ స్మార్ట్ టౌన్ షిప్స్ (యంఐజి లే అవుట్స్) లు వినూత్న ఆలోచలతో కూడిన ప్రజలకు బహుళ ప్రయోజనకరంగా ఉండే పార్కులు, ప్రాజెక్టులు మొదలగు వాటిని రూపొందించి ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ వారికి సమర్పించిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంయుక్త కలెక్టర్ గోపాల కృష్ణ రోణంకి అని సూచించారు.

# రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు చేయాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 26**



క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే, పి జి ఆర్ ఎస్, పలు రెవెన్యూ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లతో జిల్లాలోని తహసీల్దార్లతో, జిల్లాలోని ఆర్ ఎస్ డి టీ లు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్ల తో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా తహసీల్దార్లు, మండల సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమం పటిష్టంగా జరిగితే భూ సమస్యలు తగ్గుతాయని తెలిపారు. మండల సర్వేయర్లు, గ్రామ సర్వేలుహద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ యజమానికి ముందుగా రీ సర్వే గురించి తెలియజేయాలని సూచించారు. సర్వేలో తప్పులు లేకుండా అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను ఇచ్చింది దానిని కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే ఆంధ్ర ప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలో ని 38 మండలాలలో 38 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వే పై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే కు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపిని తూచా తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషన్ దారుడితో మర్యాదపూర్వకంగా మాట్లాడి మీ




సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మీ పిటిషన్ తిరస్కరించుచున్నామని కారణాలు తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డిఓలు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ అధికారి గౌస్ బాషా, జిల్లాలోని ఎమ్మార్వోలు, మండల సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలే లక్ష్యం

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 26**
జిల్లాలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్టెడ్ మెంబర్, ఉపసర్పంచ్ స్థానాలకు రేపు గురువారం జరుగనున్న ఎన్నికల్లో గొడవలు అల్లర్లు సృష్టించాలని చూస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరించారు. జిల్లాలో 2 ఎంపీపీలు, 2 వైస్ ఎంపీపీ, 1 కో ఆప్టెడ్ మెంబర్, 4 ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికల జరుగనున్న నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిమిత్తం మార్కాపురం ఎంపిపి - మార్కాపురం సీఐ, త్రిపురాంతకం ఎంపిపి దర్శి డిఎస్పీ, వైస్ ఎంపీపీ పుల్లల చెరువు, కో ఆప్టెడ్ మెంబర్ లకు మార్కాపురం డిఎస్పీ ను, ఉపసర్పంచ్ లకు స్టేషన్ ఎస్సైలను ఇంచార్జి నియమించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఎన్నికల సమయంలో 30 యాక్ట్ అమలులో ఉంటుందని, 144 సెక్షన్ అమలు పరచడం జరుగుతుందన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు మరియు డ్రోన్ల తో నిఘాల ఏర్పాటు చేశామన్నారు.

ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత, బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేయాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలీస్ సిబ్బందికి ఎస్పీ తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి డిఎస్పీ లు, సీఐలు, ఎస్సై లు, స్పెషల్ పార్టీ సిబ్బంది తో పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాటు చేశామన్నారు.

ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభ్యర్థులు, రాజకీయ పక్షాల నాయకులు, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేసినట్లు కంట్రోల్ రూమ్ పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తుంటారని, ఎవరైనా ఎన్నికల నియమాలను ఉల్లంఘించినా, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన ఇంచార్జి అధికారులకు, స్థానిక పోలీసులకు లేదా డయల్ 100/112 కు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాటరాయుళ్లపై పోలీసుల మెరుపు దాడి...!



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి, 26:**
పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించిన సంఘటన కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ పరిధిలోని గూడూరు మండలం మల్లవోలు డొంక రోడ్డులో బుధవారం చోటు చేసుకుంది. గూడూరు పోలీసులకు అందిన సమాచారం మేరకు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి నిర్వహించి 11 మంది పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకోవడంతోపాటు 1,06,500 రూపాయలను స్వాధీనుపరచుకున్నారు. గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పేకాట క్రికెట్ బెట్టింగులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సత్యనారాయణ హెచ్చరించారు.

## జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 26:**
ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న మీడియా రంగం పై దాడులు చేయటం హేయమైన;చర్య అని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మీడియా రంగం పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు;తాహసిల్దార్ సలీమా కూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రేపటి కోసం దినపత్రికలో గుంటూరు జిల్లా బ్యూరో చీఫ్ గా పనిచేస్తున్న గంగాధర్ ని బెదిరించటం, అంతేకాకుండా భౌతిక దాడులకు ప్రయత్నించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటీవల జర్నలిస్టులపై జరుగుతున్న సంఘటనలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని వార్తలు రాసిన విలేకరిపై దాడి చేయడం చాలా దారుణమన్నార. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండ చూడాలని జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి బుర్ర ఆంజనేయులు, రేపటి కోసం జిల్లా బ్యూరో చాన్ భాష, బండ్రెడ్డి గోపి, చీమల దీన్నే నారాయణ, మద్దిబోయిన గోపి, సుభాని, జోగి సువర్ణ రాజు, విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, చప్పిడి వెంకట్రావు, జంగం దాసు, కత్తి రాజు, షాహిహాన్, పులిపాటి రాజు, వీరేష్, షాలేం రాజు తదితరులు పాల్గొన్నారు.

## దివిసీమ గాంధీకి ఘన నివాళి...!



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26:
అవనిగడ్డ వంతెన సెంటరులో బుధవారం దివిసీమ గాంధీ, మానవతావాది, మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు,విగ్రహానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. వంతెన సెంటర్లో విజయ కృష్ణా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మత్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట కృష్ణారావు, నిలువెత్తు విగ్రహానికి, చలివేంద్రం వద్ద విగ్రహానికి పూలమాలలు, వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కూటమి నాయకులు పుష్పాంజలి ఘటించారు.

## మండలంలో రైతు సేవా కేంద్రంలో కందులు కొనుగోలు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 26 :**



పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కందుల కొనుగోలును ప్రారంభిస్తున్నట్టుగా ఎడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సి.హెచ్ . సరిత తెలిపారు .దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ఏపీ మార్క్ ఫెడ్ వారు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో కందులు మరియు శనగల కొనుగోలు ప్రారంభించి ఉన్నారని, మండలంలో కంది మరియు శనగ సాగు చేస్తున్న రైతులు అందరూ విరిగా తాము సాగు చేసిన పంటకు ప్రభుత్వం వారు క్వి%ళి%టాకు కందికి -7550 /- మరియు శనగ కు 5650/- రూపాయలుగా నిర్ణయించారు అని, నిర్ణయించిన మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల వారు సమీపంలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్న యెడల మార్క్ ఫెడ్ వారి ద్వారా కొనుగోలు చేస్తారని తెలియజేశారు. కావున రైతులందరూ కంది మరియు శనగ పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాల్సిందిగా కోరారు.

# కృత్తివెన్ను మండలం, గ్రామ చినగొల్లపాలెం

# తీరప్రాంత రక్షణకు త్వరలో చర్యలు - ఎంపి బాలశౌరి...!

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26:**
కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలానికి చెందిన చిన గోల్లపాలెం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒక తీరప్రాంత గ్రామం. సముద్రపు అలల ఉద్ధృతికి భూమి కోల్పోతున్నందున గ్రామస్థులకు మరియు సాగు భూములకు ఇక్కడ తీవ్రమైన నష్టం జరుగుతోంది. ఇక్కడ ఉప్పెనల (హైట్ టిడ్స్) ఉద్ధృతి పెరగడం, అలలు భూమిని క్రమంగా దుమ్ము చేయడం, కలుషిత నీటి ప్రవాహాలు సముద్రతీరాన్ని నెమ్మదిగా దెబ్బతీయటం, వాతావరణ మార్పులతో సముద్ర స్థాయి పెరగడం, అతిగా ఇసుక తవ్వకాలు తీరప్రాంత భూమిని బలహీనం కావడం, మ్యాంగ్రోవ్ అడవుల నాశనం వలన ప్రకృతిసిద్ధమైన రక్షణ కోల్పోవడం, పట్టణీకరణ, నిర్మాణ పనులు, తీరప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పెరగడం వల్ల భూగర్భ మార్పులు జరగడం, సముద్రపు అలల ధాటికి భూమి కొట్టుకుపోయి, క్రమంగా గ్రామం మునిగిపోయే ప్రమాదం ఉంది.అంతేకాకుండా నది, సముద్రపు నీరు భూముల్లోకి చొచ్చుకుపోవడం వల్ల వ్యవసాయ భూములు ఉప్పు నేలగా మారుతున్నాయి. జీవనోపాధిపై ప్రభావం చూపిస్తోంది. మత్స్యకారుల జీవనాధారం దెబ్బతింటోంది, వేటకారులు తమ ప్రదేశాలను వదిలి వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇందుకు %ఇ% పరిష్కార మార్గాలు ఏమిటంటే



1. రక్షణ గోడల నిర్మాణం: సముద్రపు అలలను అడ్డుకునేందుకు రక్షణ గోడలు (సీ వాల్స్) %ఇ% బ్రేక్ వాటర్ స్ట్రక్చర్స్ నిర్మించడం.
2. మడ అడవుల పరిరక్షణ: ప్రకృతిసిద్ధంగా సముద్రపు అలలను అడ్డుకునేందుకు మ్యాంగ్రోవ్ మొక్కలను పెంచడం
3. ఇసుక తవ్వకాలను నియంత్రణ అక్రమ ఇసుక తవ్వకాలను కఠినంగా నిరోధించడం
4. తీరప్రాంత సంరక్షణ ప్రణాళికలు సైన్సటిఫిక్ కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలు రూపొందించి, టెక్నాలజీ సహాయంతో సముద్రపు అలలను అరికట్టడం
5. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు తీరప్రాంత గ్రామాలను తరలించేందుకు పునరావాస కార్యక్రమాలు చేపట్టడం, రైతులకు నష్టపరిహారం అందించడం వంటి పనులు జరగాల్సి ఉంది.

ఇందుకోసం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ వల్లభనేని బాలశౌరి ఈ రోజన ఢిల్లీ లోని నేషనల్ డిశాస్టర్ మేనేజుమేంట్ అథారిటీ మెంబర్ మరియు హెడ్ అఫ్ డిపార్ట్మెంట్ రాజేంద్ర సింగ్ ని కలిసి కృత్తివెన్ను మండలంలోని చిన గొల్లపాలెంలో సముద్రపు అలల వలన క్రమంగా క్షీణిస్తున్న భూమి గురించి, అందుకు తీసుకొనవలసిన రక్షణ చర్యల గురించి మాట్లాడటం జరిగింది.

వారు ఎంపి వినతికి సానుకూలంగా స్పందించి వెంటనే తగు ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన యెడల, నిధులు మంజూరు చేసి చర్యలు తీసుకొంటామని తెలియ పరిచారు.

## ప్రయాణం క్షేమంగా సాగాలంటే హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేసుకోవాలి - జిల్లా ఎస్పీ శ్రీ ఆర్. గంగాధరరావు..!

### రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్ దారణ గూర్చి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణాజిల్లా పోలీసు యంత్రాంగం.




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 26:**
జరిగే ఒక్క రహదారి ప్రమాదం మనల్ని కాక మనపై ఆధారపడిన కుటుంబాన్ని మొత్తం రోడ్డున పడవేస్తుందని, కనుక వాహనాలు నడిపేటప్పుడు తగు భద్రత నియమాలు పాటిస్తూ వాహనం నడిపితే మనకే కాక మన తోటి వారికి రక్షణగా మారతామని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు,అన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను భారంగా కాకుండా బాధ్యతగా స్వీకరించి ధరిస్తే సురక్షితంగా మన గమ్యస్థానాలకు చేరుదామని ఎస్పీ తెలిపారు. రహదారి భద్రతా ప్రమాణాలు గురించి ఎస్పీ తెలియజేస్తూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకుంటే ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినా, ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం ఉండదని తెలియజేశారు. రహదారి ప్రమాదాలను నివారించడాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా స్వీకరించి, మన తోటి వారిని దృష్టిలో పెట్టుకుని, వాహనాలు నడపాలి. రహదారి ప్రమాదాల్లో అధిక ప్రమాదాలు ద్విచక్ర వాహనాల వలన జరుగుతున్నాయన్నారు. అనునిత్యం రహదారి ప్రమాదాలను గూర్చి అనేక కథనాలను సామాజిక మాధ్యమాలలో, వార్తాపత్రికలలో చూస్తున్నప్పటికీ , మనకి ఏమీ జరగదులే అని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ లైట్ తీసుకుంటాము. అలాంటి భ్రమలో ఎవరు ఉండవద్దు. ఈరోజు ఎక్కడో జరిగింది. రేపు మనకి జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.హెల్మెట్ ఎందుకు ధరించాలంటే , మనం సరైన మార్గంలో వెళ్తున్నప్పటికీ, వెనుకగా, ఎదురుగా, పక్కనుంచి వచ్చే వ్యక్తి, మందు తాగి వాహనం నడపవచ్చు. లేదా సెల్ఫోన్లో ముచ్చటిస్తూ నడపవచ్చు. లేదా రాంగ్ రూట్లో ప్రయాణిస్తూ, మనకు ప్రమాదం తెచ్చి పెట్టవచ్చు. వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి, ప్రమాదానికి కారణమైన అది మనకే హాని కలిగించవచ్చు. కాబట్టి హెల్మెట్ మన శరీరంలో ఒక భాగంగా అలవర్చుకోవాలి. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, హెల్మెట్ ధరించకపోవడం వలన కొంతమంది ప్రాణాలు కోల్పోతుంటే , మరి కొంతమంది శాశ్వత అంగవైకల్యం కలిగి జీవితాంతం ఇతరులపై ఆధార పడవలసి వస్తుంది. తక్కువ దూరమే కదా, ఇప్పుడే వచ్చేస్తాం కదా అనే ఆలోచనతో చాలామంది హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు. మనం ఎంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ మన ఎదురుగా, వెనుక నుండి వచ్చే వాహనాల వలన మనం ప్రమాదాల బారిన పడవచ్చు. హెల్మెట్ లేకుండా జరిగిన ప్రమాదాలలో ఒక్క చుక్క రక్తం కూడా చిందించకుండానే, అంతర్గత గాయాల కారణంగా, రక్తమంతా బ్రెయిన్లో గడ్డకట్టి బ్రెయిన్ హేమరేజ్ వల్ల మరణాలు సంభవించే అవకాశం ఉంది. మీరు హెల్మెట్ ధరిస్తూ మీ కుటుంబ సభ్యులు కూడా ధరించేలా ప్రోత్సహించాలి. బయటకు వెళ్లేటప్పుడు పర్సు, సెల్ఫోన్, ఇతర వస్తువులు మర్చిపోయిన పర్వాలేదు. కానీ మనల్ని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చే హెల్మెట్ ను మాత్రం మరవవద్దని తెలిపారు.

## ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలి...!





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26**
ఉద్యోగ విధులు బాధ్యతాయుతంగా అంకితభావంతో నిర్వహించాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక సూచించారు. బుధవారం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నగరంలోని చాంబర్లో 17 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. అందులో 12 మంది జూనియర్ అసిస్టెంట్లుగా, మరో 5మంది టైపిస్టులుగా నియమించబడ్డారు. జిల్లాలోని ఉపాధ్యాయులు పంచాయతీరాజ్ ఉద్యోగులు 17 మంది విధి నిర్వహణలో ఉంటూ మరణించడంతో వారసులకు నియామక పత్రాలు అందజేసినట్లు జడ్పీ చైర్ పర్సన్ వివరించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులు సజావుగా వారికి అప్పగించిన విధులను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డిప్యూటీ సీఈవో ఆనందకుమార్ జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# మామిళ్ళపల్లి పొలాలలో నకిలీ మిరప విత్తనాల ప్రాసెసింగ్ యూనిట్లు పట్టివేత

### - తనిఖీలు చేసిన విజిలెన్స్ అధికారులు



**పెన్ పవర్ , మార్చి 26, అద్దంకి**
నకిలీ మిరప విత్తనాలను అక్రమంగా ప్రాసెసింగ్ చేస్తున్న, చేసే యూనిట్లను విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి 7875 కేజీల మిరప విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రమైన గుంటూరు పట్టణం లోని ఆదర్శనగర్ కు చెందిన సంపతి శ్రీనివాస్ రావు నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలంలోని మామిళ్ళపల్లి గ్రామం సమీప పొలాలలో గ్రేడింగ్ మిషన్ లు,ప్యాకింగ్ మిషన్లు ఉపయోగించి మిర్చి విత్తనాల ప్రాసెసింగ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రీజినల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. సంపతి శ్రీనివాసరావు ఎటువంటి అనుమతులు లైసెన్సులు లేకుండా మిరప విత్తనాలు రైతులు దగ్గర టోకున కొనుగోలు చేసి గ్రేడింగ్ ప్రాసెసింగ్ చేసి అధిక ధరకు లైసెన్స్ లేకుండా అమ్మకాలు జరుపుతున్నారన్నారు. వీరి వద్ద 7875 కేజీల మిరప విత్తనాలు విలువ 498500 రూపాయలు ఉంటుందన్నారు. ఈ గ్రేడింగ్ రెండు రోజుల నుంచి చేస్తున్నారని, రాత్రి సుమారు ఎనిమిది నుంచి రెండు గంటల వరకు కూలీలను మాట్లాడుకొని అధిక కూలి ఇచ్చి గ్రేడింగ్ చేపిస్తున్నారన్నారు . ఈ దాడిలో గుంటూరు విజిలెన్స్ సిఐ కె చంద్రశేఖర్, పల్నాడు సిఐ పి శివాజీ, గుంటూరు విజిలెన్స్ ఏవో ఆదినారాయణ, సంతమాగులూరు వ్యవసాయ అధికారిని ఆర్ లావణ్య, వీఆర్వో రోశయ్య పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా నకిలీ విత్తనాలను ప్రోసెసింగ్ చేస్తున్న సంపతి శ్రీనివాసరావు పై విజిలెన్స్ అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ ఐ రామారావు తెలిపారు.



## చలివేంద్రాలతో బాటసారులకు ఉపశమనం

### అవనిగడ్డ -ఎమ్మెల్యే మండలి బుద్ధ..!



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26:**
వేసవిలో చలివేంద్రాలతో బాటసారులకు ఎండ తీవ్రత నుంచి ఉపశమనం కలుగుతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం అవనిగడ్డ వంతెన సెంటరులో దివిసీమ గాంధీ, మానవతావాది, మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత దివంగత మండలి వెంకట కృష్ణారావు జ్ఞాపకార్థం విజయ కృష్ణా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మత్తి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నాయకులు వంగర శేషగిరిరావు, అవనిగడ్డ సబ్ బ్రాంచ్ చైర్మన్ గుడివాక శేషుబాబు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాధ్ ప్రసాద్, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, రోటరీ క్లబ్ అధ్యక్షులు నూతక్కి శివబాబు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, పెద్దసంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ

**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 26**

వేటపాలెం పోలీస్ స్టేషన్ నందు గతంలో క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడిన వారికి బుధవారం సీఐ శేషగిరిరావు, ఎస్సై వెంకటేశ్వర్లు లు పోలీస్ స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇప్పటికే మొబైల్స్ బెట్టింగ్ యాప్ లపై నిఘా ఉంచడం జరిగిందని ఆయన వివరించారు. మళ్లీ క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ శేషగిరిరావు హెచ్చరించారు. బెట్టింగులకు పాల్పడిన వారిసమాచారం ఇస్తే గోప్యంగా ఉంచుతామన్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు



# వావ్.. అంధజ్యోతి ధీర

శభాష్ కృత్తివెన్ను కలం కూలీ

మీడియా ముసుగులో అక్రమ మైనింగ్ బాగుందయ్యా...!

వావ్.. దమ్మున్న కలం బాబి... పేరుకే ప్రెస్ .

వాస్తవానికి మైనింగ్ బాబు.

కృత్తివెన్ను మండలంలో షాడో..ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకున్న ఘనుడు.

ఆయనే అంధజ్యోతి ధీరుడు. కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ సామ్రాట్.

అధికారులూ ఆయనకు సలాం కొట్టాల్సిందే. ఇంకేముందీ..







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26:**

కృష్ణా జిల్లా కృత్తి వెన్ను మండలం అడ్డపర్ర గ్రామం నుంచి అక్రమంగా చెరువులు తవ్వి మట్టిని కృత్తివెన్ను శివారులోని ఒంటిల్లు సమీపంలోని హైవే లేఔట్ లో మెరక చేస్తూ ఒక్కొక్క ట్రాక్టర్ కి 1500 చొప్పున సొమ్ము చేసుకుంటున్నారని ప్రధాన ఆరోపణ. కృత్తి వెన్ను మండల ప్రెస్ క్లబ్ సభ్యులు ఈయనకు బంట్రో తులు. ఇది సరే.. మండలంలో మట్టి తోలకం బాధ్యత మొత్తం నలుగురు సిండికేట్ సంపాదించారు. అటు ఇటు మామూళ్లు ఇచ్చుకుంటూ తమ పబ్బం గ డిపేస్తున్నారు. ఇక ఇతర విలేఖరులు ఈ గుట్టును రట్టు చేస్తారనే భయంతో ఇటీవల కొందరు మీడియా ప్రతినిధులపై నకిలీ విలేకరులనే ముద్ర వేసి కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇచ్చారు. ప్రజా స్వామ్యంలో పోర్త్ పిల్లర్ అయినా మీడియా రంగంలో ఉంటూ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హోదాలో ఉంటూ ఓ విలేకరిగా ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవినీతిని అరికట్టి ప్రతి వ్యక్తికి న్యాయం అందించే బాధ్యతగల వృత్తిలో ఉంటూ ఆ వృత్తిని అడ్డం పెట్టుకొని అక్రమ మైనింగ్లు చేస్తూ తాను చెడ్డ కోతి వన మంతా చేర్చిన రీతిలో అటు అధికారులను, ఇటు కలం కూలీలను అడ్డంగా అమ్మేస్తున్న అంధజ్యోతి కూలీపై తగిన చర్యలు తీసుకోవాలని కృత్తి వెన్ను మండల ప్రజలు కోరుతున్నారు.

# తాగునీటి సరఫరా, చెరువులు..

# లిఫ్టల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించను

## లింగంగుంట్ల తాగునీటి చెరువును, కుప్పగంజివాగు లిఫ్ట్ ను పరిశీలించిన ప్రత్తిపాటి.

## తూబాడులో సీసీరోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనుల పరిశీలన మాజీమంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 26 :**

నియోజకవర్గంలోని తాగునీటి చెరువుల నిర్వహణలో ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, చెరువుల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి, గట్లపై మంచి మొక్కలు పెంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామంలోని మంచినీటిచెరువును, కుప్పగంజి వాగుపై ఉన్న ఎత్తిపోతలపథకాన్ని (లిఫ్ట్) మాజీమంత్రి బుధవారం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. 3 గ్రామాలకు తాగునీరు అందించే చెరువును జాగ్రత్తగా నిర్వహించండి. చెరువులోని పూడిక తొలగించి చుట్టూ మొక్కలు పెంచండి. చెరువులోని పూడికను వేసవిలోనే తొలగించాలని, ఎలాంటి నాచు, తూటికాడసహా, ఇతర వ్యర్థాలు లేకుండా చూడాలని, చెరువు గట్టుపై మంచి మొక్కలు పెంచాలని పుల్లారావు ఆర్.డబ్ల్యూఎస్ మరియు పంచాయతీ అధికారుల్ని ఆదేశించారు. గ్రామస్తులు కూడా చెరువును రక్షణలో ప్రభుత్వ సిబ్బందికి సహకరించాలన్నారు. చెరువుకు నీటి సరఫరాకోసం కుప్పగంజి వాగుపై రూ.25లక్షలతో ఇటీవలే మరమ్మతులు చేసిన లిఫ్ట్ ను పరిశీలించిన మాజీమంత్రి, అధికారులకు పలుసూచనలు చేశారు. లిఫ్ట్ ను జాగ్రత్తగా వినియోగించాలని, పైపులైన్ల నుంచి నీరు వృథా అవ్వకుండా చూడాలని, లీకేజ్ లను తక్షణమే సరిచేయాలని చెప్పారు. ఇటీవలే లిఫ్ట్ కు మరమ్మతుల చేసినందున మోటార్లను జాగ్రత్తగా వినియోగించాలని చెప్పారు. లిఫ్ట్ పాడైతే తాగునీటికి ఇబ్బంది అవుతుందని, ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా పనిచేయాలన్నారు. వేసవిలో ఒక్కరోజు నీటిసరపరా నిలిచిపోయినా అనేక సమస్యలు తలెత్తుతాయనే విషయాన్ని అధికారయంత్రాంగం విస్మరించకూడదన్నారు. లిఫ్ట్ ద్వారా లింగంగుంట్ల,కావూరు, పురుషోత్తమపట్నం గ్రామాలకు తాగునీరు, 2586 ఎకరాలకు సాగునీరు అందుతుందనే నిజాన్ని గుర్తించి పనిచేయాలని మాజీమంత్రి సూచించారు. సొంతనిధులతో లిఫ్ట్ మరమ్మతు పనులు చేయించిన నీటిసంఘం అధ్యక్షులు భైరా సంజీవరావును ఆయనకు సహకరించిన లింగంగుంట్ల గ్రామ టీడీపీ నాయకులు తూబాటి కిశోర్, పెదవలి చంద్రశేఖర్, గ్రామ రైతుల్ని ప్రత్తిపాటి పేరుపేరునా అభినందించారు. సమస్యను గుర్తించి లిఫ్ట్ ను పునరుద్ధరణలో గ్రామస్తులంతా ఒకే మాటపై ఉండి పనిచేయడం నిజంగా మెచ్చుకోవాల్సిన అంశమన్నారు.

**సీసీ రోడ్, డ్రైనేజ్ పనుల నాణ్యతలో తేడాలొస్తే అధికారులే బాధ్యులవుతారు..**

నాదెండ్ల మండలంలోని తూబాడు గ్రామంలో రూ.21లక్షలతో వేస్తున్న సిమెంట్ రోడ్, నిర్మాణంలో ఉన్న డ్రైనేజ్ లను పరిశీలించిన మాజీమంత్రి, నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా రోడ్డు వేయాలని కాంట్రాక్టర్ కు, అధికారులకు సూచించారు. మెటీరియల్ లో తేడా రాకూడదని, రోడ్డు, డ్రైనేజ్ లు పూర్తయ్యాక నాణ్యతపై గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు వచ్చినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పుల్లారావు అధికారుల్ని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల విడుదలలో కూటమిప్రభుత్వంలో ఎలాంటి సమస్యలు రావని, చేసే పనుల్లో లోపాలు లేకుండా చూడాల్సింది కాంట్రాక్టర్లు, అధికారులేనని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సాదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, తుబాటి కిషోర్, అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మన పేట...మన సంస్కృతి..

## తెలుగువారి మంగళవాద్య నాదస్వర విద్వాంసులు నడియాడిన నేల ఇది

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 26 :**

చిలకలూరిపేటకు ఓ సంస్కృతి చరిత్ర ఉంది. ఆ చరిత్రను సంస్కృతిని ఈ శీర్షిక ద్వారా అందించనున్నాం. ఇందులో భాగంగానే దేశంలోని అనేక మంది సంగీత కళాకారులకు నాదస్వరం అనగానే చిలకలూరిపేట పేరు గుర్తుకు వస్తోంది. అంతగా ఈ ప్రాంతంలో నాదస్వరం భాగమైంది. జానపదంలో పుట్టి జనసామాన్యంలో పెరిగి సంస్కృతిలో భాగమై విరాజిల్లిన ప్రజాకళ మంగళవాద్యం. భారతీయ వైవాహిక వ్యవస్థలోనూ, ఆరాధనా విధానంలోనూ, ఉత్సవ సంప్రదాయాల్లోనూ మంగళప్రదమై వినిపించే మహోన్నత వాద్యసంగీతం ఈ మంగళవాద్య సంగీతం. అందునా దక్షిణాదిన ఏఇంట ఏశుభం జరిగినా మొదట వినిపించేది మంగళవాద్యమే. ఈ కళలో నాదస్వరం ప్రధానవాద్యం. అటువంటి నాదస్వరానికి చిలకలూరిపేట ప్రధాన కేంద్రంగా బాలిసిల్లింది . తెలుగునాట దాదాపు 1900 సంవత్సర ప్రాంతం నుంచి చిలకలూరిపేట సంస్థానంలో నాదస్వర విద్వాంసులున్నట్లు తెలుస్తుంది. వారి సంతతికి చెందిన నాదబ్రహ్మ షేక్ చిన పీరు సాహెబ్ చాలా గొప్పవారు. నాదస్వరం మీద వీణ తంత్రులు మీటినట్లు




మాధుర్యభరితమైన నాద విన్యాసం వీరి ప్రత్యేకత. ఇంకా వీరి కుటుంబంలో ఆదంసాహెబ్ ప్రసిద్ధుడు.తెలుగునాట కరవది గ్రామంలో పుట్టి యావద్భారత దేశంలో మొదటివాడుగా నిలిచిన నాదస్వర చక్రవర్తి పద్మశ్రీ డాక్టర్ షేక్చిన్న మౌలానా చిలకలూరిపేట నాదస్వర సంగీత సంప్రదాయానికి చెందినవారు. ఆ పిదప వచ్చిన వారిలో షేక్ మహబూబ్ సుభానీ, కాలీషాబీ దంపతులు తిరిగి ఈనాడు దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచారు.వీరికి ఆలయమైనా, మసీదైనా, చర్చైనా ఒక్కటే ! నాదోపాసకులకు మత భేదం లేదు అని చెప్తూ, శ్రోతల హృదయాల్లో మంగళవాద్యం మ్రోగించిన గొప్ప నాదస్వర విద్వాంసులు వీరు. చిలకలూరిపేటలో నాదస్వరం ప్రాముఖ్యత తెలిసి, భావితరాలకు కూడా మన సంస్కృతిని తెలియజేసే ఉద్దేశంతో గతంలో టీడీపీ ప్రభుత్వ హాయంలోనే చిలకలూరిపేట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులకు నాదస్వర చిహ్నాన్నిఅధికారికంగా అమలు చేశారు.. కాని అనంతరం ఇది మరుగున పడి పోయింది. చిలకలూరిపేట నాదస్వర సంస్కృతిని భావితరాలకు తెలియజేయటానికి తిరిగి ఆర్టీసీ బస్సులకు నాదస్వరాన్ని అధికారిక చిహ్నంగా ప్రతిపాదించాలని పలువురు కోరుతున్నారు.

# ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కష్టపడి చదవాలి

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 26 :**

చిలకలూరిపేట : చిలకలూరిపేట మండలం పోతవరం స్థానిక కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం బాలికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అషేరిఫ్యాన్ అధ్యక్షత వహించారు సైక్లోలజిస్ట్ అండ్ కౌన్సిలర్ సి హెచ్ ఫణింద్ర పాల్గొని మాట్లాడారు ఏ రంగంలో రాణించాలో నిర్ణయం చేసుకొని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని సూచించారు విద్యార్థులకు మానసిక దృఢత్వం కలిగి ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో పురుషులతో పాటు మహిళలు సమానంగా రానిస్తున్నారని తెలిపారు ఉన్నత స్థాయికి ఎదగెందుకు కష్టపడి చదువుకోవాలన్నారు ఈ సందర్భంగా మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ పై వివిధ అంశాలు సి హెచ్ ఫణీంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,, అషేరీఫ్యాన్ పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



# పెడన రెవెన్యూ కార్యాలయంలో ద్వంద్వ నీతి

# ప్రజల్లో ఆగ్రహం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 26 :**

పెడన మండలంలోని రెవెన్యూ కార్యాలయంపై ప్రజల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. తల్లి బిడ్డ న్యాయాన్ని అనుసరించాల్సిన అధికారులు, ఎందుకు వివక్ష చూపుతున్నారు? పెడన మండలం కొంకేపూడి, సమీపంలో అనుమతి లేకుండా చెరువు తవ్వకాలు జరిపి, టాక్టర్ల ద్వారా మట్టిని విక్రయిస్తున్నా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కానీ అదే అధికారులే ఓ రైతు చెరువును తవ్వుతుంటే వెంటనే అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది.ఈ ఘటన 24 గంటలు గడవక ముందే, తాసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని కొంకేపూడి, పంచాయతీలో మండల నాయకుని పేరుతో ట్రాక్టర్ల ద్వారా బసక రవాణా వీఆర్వో కనుసన్నల్లో జరుగుతుండటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.పెడన మండల ప్రజలు రెవెన్యూ డివిజనల్ అధికారిని స్పందించి దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలని, తల్లి బిడ్డ న్యాయాన్ని సమానంగా అమలు చేయాలని ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.





# గుంటూరు... తర్వాత నెల్లూరు లీడర్స్

**గుంటూరు, మార్చి 26, పెన్ పవర్:** వైసీపీ నేతలపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంపై జరిగిన అక్రమాలను బయటకు తీస్తూ ముఖ్యనేతలపై పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. తొలుత రేషన్ బియ్యం కేసులో మచిలీపట్నానికి చెందిన పేర్ని నానితో పాటు అతని కుటుంబ సభ్యులపై కేసులు నమోదయ్యాయి. దీంతో ఆయన న్యాయస్థానానికి వెళ్లి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. రేషన్ గోదాములో బియ్యం మాయమయిన ఘటనలో పేర్ని నాని కోటిన్నరకు పైగా ప్రభుత్వానికి చెల్లించడంతో పాటు ఆయన కూడా నిందితుడిగా ఉన్నారు. పేర్ని నాని మచిలీపట్నంలోని తన రైస్ మిల్లులో దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించారన్న ఆరోపణలపై ఆయనపై కేసు నమోదు చేసింది.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై వరసగా కేసులు నమోదవుతున్నాయి. సత్యవర్థన్ ను కిడ్నాప్ చేశారన్న కారణంగా ఆయనను అరెస్ట్ చేశారు. దాదాపు నెలరోజులకు పైగానే ఆయన విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. వరసగా కేసులు నమోదు అవుతుండటంతో వంశీ ఇప్పట్లో బెయిల్ పై బయటకు వస్తారన్న నమ్మకం కూడా లేదు. అంతకు ముందు బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను కూడా పలు కేసుల్లో అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అయితే నందిగం సురేష్ మాత్రం కొద్ది రోజుల క్రితం జైలు నుంచి బెయిల్ పై బయటకు వచ్చారు ఇక గత ప్రభుత్వ హయాంలో ఫిలిం ఫెడరేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉన్న పోసాని కృష్ణమురళిని అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టారంటూ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ లపై అనుచిత వ్యాఖ్యలపై కేసు నమోదు చేసిన పోలీసులు పోసానిని గత నెల 21వ తేదీన అరెస్ట్ చేశారు. పోసానిపై పదిహేడు కేసులు నమోదయ్యాయి. కొన్నింటిలో ముందస్తు బెయిల్, మరికొన్నింటిలో షరతులతో కూడిన బెయిల్ తీసుకుని పోసాని రెండు రోజుల క్రితమే జైలు నుంచి బయటకు వచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయనపై నమోదయిన కేసులు ఇప్పుడు కోర్టుల్లో నడుస్తున్నాయి. ఇక మాజీ మంత్రి విడదల రజనీపై కూడా తాజాగా ఏసీబీ కేసు నమోదయింది. ఆమె స్టోన్ క్రషర్ యజమాని నుంచి 2.26 కోట్ల రూపాయలు వసూలు చేశారంటూ ఫిర్యాదు అందడంతో రజనీతో పాటు మరికొందరిపై కేసు నమోదయింది. ఎప్పుడైనా విచారణకు పిలిచి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయంటున్నారు. తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. కోట్ల విలువైన క్వార్ట్జ్ దోపిడీ చేశారని ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. పొదలకూరు మండలం తాటిపర్తిలోని రుస్తుం మైన్స్‌లో లీజు సమయం ముగిసినా క్వార్ట్జ్ తరలించారని ఆరోపణల నేపథ్యంలో కేసు నమోదయింది. గనుల శాఖ అధికారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ4గా కాకాణి గోవర్ధన్‌రెడ్డి 120బీ, 447, 427, 379, 220, 506, 129తో పాటు ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఇక నెల్లూరు నుంచి చిత్తూరు వెళ్లడమే తరువాయి అంటున్నారు. అక్కడ ఇప్పటికే కీలక నేతలపై మద్యంతోపాటు పలు కేసులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద వరస కేసులతో వైసీపీ నేతల్లో దడ మొదలయిందనే చెప్పాలి. ఎప్పుడు ఎవరు అరెస్ట్ అవుతారన్న ఉత్కంఠ నెలకొంది.

# నాగబాబు పదవికి బ్రేక్....



**విజయవాడ మార్చి 26, పెన్ పవర్:** జనసేన నేత నాగబాబు మంత్రిపదవికి బ్రేకులు పడినట్లు పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కొద్దికాలం క్రితం పార్టీ పవన్ కల్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. ఉగాది రోజున ఆయన మంత్రివర్గంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్న వార్తలు కూడా వచ్చాయి. కానీ అలాంటి వాతావరణం కనిపించకపోవడం ఇప్పుడు పార్టీలోనూ, జనసైనికుల్లోనూ చర్చనీయాంశమైంది. ఉగాదికి ఇంకా వారం రోజులు కూడా సమయం లేదు. దీనికి సంబంధించిన అప్ డేట్ ఇంత వరకూ రాకపోవడంతో కొంత జనసైనికుల్లో ఆందోళన నెలకొంది. దీనిపై అధికారిక పర్యటన ఇటీవల కాలంలో కూడా రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. నాగబాబును తొలుత రాజ్యసభకు ఎంపిక చేయాలని భావించినా ఆ ఆలోచనను మానుకుని మంత్రివర్గంలోకి తీసుకుందామని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. తన సోదరుడు పార్టీకోసం పడిన కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇవ్వాలన్నది ఆయన నిర్ణయం. ఇందులో కుటుంబం, వారసత్వం, కులం వంటివి లేవని, కేవలం పనిచేసిన వారందరికీ వరసగా ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ వస్తున్నారు. కానీ పిఠాపురంలో జరిగిన జనసేన ఆవిర్భావ వేడుకల తర్వాత కొంత మారినట్లు కనిపిస్తుంది. ఇద్దరం మంత్రివర్గంలో ఉండే కంటే నాగబాబుకు పార్టీ బాధ్యతలను అప్పగించి జిల్లాల పర్యటనలు చేయించాలన్న ఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నట్లు చెబుతున్నారు. . తనకు తరచూ ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో పార్టీపై ఫోకస్ పెట్టాలంటే నాగబాబు మంత్రిపదవి లో కంటే పార్టీలో కీలకంగా ఉంటేనే మంచిదన్న భావనలో పవన్ కల్యాణ్ ఉన్నారని చెబుతున్నారు. అందుకే నాగబాబుకు ఈ విషయం చెప్పినట్లు కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. జిల్లాలు తిరుగుతూ పార్టీని బలోపేతం చేయాలని నాగబాబుకు పవన్ కల్యాణ్ సూచించినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ కేబినెట్ లో ఒకటే ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అందులోనూ నాగబాబు చేరిపోతే ఇక పార్టీని పట్టించుకునే వారు లేరు. నాదెండ్ల కూడా కేబినెట్ లో ఉండటం కూడా ఇందుకు కారణం. మరొకవైపు ఉగాది రోజున చంద్రబాబు ప్రతిష్టాత్మకైన పీ4 పథకం ప్రారంభించేందుకు అట్టహాసంగా పనులు మొదలు పెట్టడంతో ఇక నాగబాబుకు అమాత్య పదవి లేనట్లేనన్న కామెంట్స్ మాత్రం ఎక్కువగా వినిపిస్తున్నాయి.

జనసైనికుల్లో నిరాశలు

కూటమి ప్రభుత్వ హయాంలో జనసైనికులు అవమానాలు ఎదుర్కొంటున్నారా..?

పార్టీకోసం పనిచేస్తున్న నిఖార్సయిన కార్యకర్తల్ని జనసేన పట్టించుకోవడంలేదా..?

అధినేత సైలెంట్ గా ఉండటాన్ని జనసైనికులు జీర్ణించుకోలేకపోతున్నారా..?

ప్రస్తుతం సోషల్ మీడియాలో జనసైనికుల ట్వీట్లు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తోంది. తాజాగా సాయిబాబా అనే జనసైనికుడి ట్విట్టర్ అకౌంట్ లో పోస్ట్ చేసిన ఓ లేఖ వైరల్ గా మారింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ని ఉద్దేశించి సాయిబాబా లేఖ రాశారు. తనలాగే పార్టీలో చాలామంది కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారని సాయిబాబా వివరించారు. మరి ట్విట్టర్లో జనసైనికుడి ఆవేదన జనసేనాని వరకు చేరుతుందో లేదో చూడాలి. అన్న ఎంతో బాధ తో జనసేన పార్టీ పట్ల ప్రేమ తో నా చివరి ప్రయత్నం గా నేను చెప్పాలి అనుకున్నది ఈ లెటర్ లో రాసాను అది మీరు చదివి తగు చెర్యలు చెపడతారు అని ఆశిస్తున్నాను ????. బరువెక్కిన గుండెలతో పార్టీ కి మరియు ఈ ట్విట్టర్ కి స్వస్తి ????

ఎవర్ని అయినా నా ఈ ప్రయాణం లో బాధించి?

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి అంటే ఇక్కడ టీడీపీ, జనసేన, బీజేపీ అని చెప్పుకోవాలి. కానీ క్షేత్ర స్థాయిలో కూటమి అంటే టీడీపీ ప్రభుత్వం మాత్రమే అనే అర్థం ఉందని ముఖ్యంగా జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు జనసేన అధికార పార్టీనా, ప్రతిపక్షమా అనేది అర్థం కావడంలేదని అంటున్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో అవమానాలు భరించామని, ఎన్నికల తర్వాత కూటమి అధికారంలోకి వచ్చాక కూడా జనసైనికుల తలరాత మారలేదని వారు ఆరోపిస్తున్నారు. అసలు జనసేన ఎదుగుదలను పవన్ కల్యాణ్ పట్టించుకుంటున్నారో లేదో అనే అనుమానం వస్తోందని తన లేఖలో ప్రస్తావించారు సాయిబాబా అనే జనసైనికుడు. ఇటీవల తిరువూరు నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ ను వివరణ కోరుతూ జనసేన ఒక బహిరంగ నోటీసు ఇచ్చింది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో తనకు ప్రాణహాని ఉందని మీడియాతో చెప్పినందుకు వివరణ కోరింది. అలాంటి వ్యవహారం ఏదైనా ఉంటే ముందు పార్టీ దృష్టికి తీసుకురావాలి కానీ, మీడియాకెక్కడం మంచిది కాదని సూచించారు నేతలు. అదే సమయంలో 48 గంటల్లోగా ఎక్స్ ప్లెనేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఈ ఆదేశాలను కూడా సాయిబాబా పరోక్షంగా తన లేఖలో ప్రస్తావించారు. అసలు జరిగిందేంటో తెలుసుకోవాలనే ఆలోచన ఉంటే.. సదరు తిరువూరు ఇన్ చార్జ్ ని పిలిపించి మాట్లాడేవారని, కానీ బహిరంగంగా నోటీసులివ్వడం ద్వారా ఆయన్ని చులకన చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా జనసేన కార్యకర్తల అరెస్ట్ లు ఆగలేదని, అయినా కూడా పార్టీ పట్టించుకోవడంలేదని అంటున్నారు సాయిబాబా. ప్రభుత్వం కేసులు పెట్టినా తమకు పెద్దగా బాధలేదని, అయితే పార్టీ ఆఫీస్ పట్టించుకోకపోవడం అత్యంత దారుణం అని అన్నారు. వైసీపీ వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా జనసేన పార్టీ అధికారికంగా ఖండించడం లేదని ఆయన వాపోయారు. అదే సమయంలో కొంతమంది టీడీపీ వాళ్లు కూడా వైసీపీ వారితో చేరి పవన్ కల్యాణ్ పై లేనిపోని ఫేక్ ప్రచారం చేస్తున్నారని అన్నారాయన. తాను జనసేనకు, ట్విట్టర్ కి కూడా గుడ్ బై చెప్పేస్తున్నాని అన్నారు సాయిబాబా. పార్టీని కార్యకర్తలు పట్టించుకున్నంతగా, పార్టీ కార్యకర్తల్ని పట్టించుకోవట్లేదని తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు సాయిబాబా. పార్టీ బాగుంటే సరిపోదని, పార్టీలోని కార్యకర్తలు కూడా బాగుండాలని ఆయన సూచించారు. ఇన్నాళ్లూ పార్టీకోసం సిన్సియర్ గా కష్టపడ్డామని, ఆత్మాభిమానం చంపుకొని ఉండాలంటే తమ వల్ల కావడం లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కసారయినా పవన్ కల్యాణ్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మీటింగ్ పెట్టారా అని ప్రశ్నించారు. ఇకనైనా ఆ పని చేయాలని, వారిలోని అసంతృప్తి ఏంటో తెలుసుకోవాలని సూచించారు. సాయిబాబా అనే ట్విట్టర్ అకౌంట్ నుంచి పోస్ట్ అయిన ఈ లెటర్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. చాలామంది ఈ లెటర్ పై సానుకూలంగా స్పందిస్తున్నారు. జనసేనలో ప్రస్తుతం ఇదే పరిస్థితి ఉందని, అధిష్టానం కాస్త దృష్టిపెట్టాలని వారు సూచిస్తున్నారు.

# తమ్ముళ్ల వాయిస్ ఏదీ

**విజయవాడ, మార్చి 25, పెన్ పవర్:** లుగుదేశం పార్టీలో సీనియర్ నేతలు యాక్టివ్ గా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. అధికారంలో లేనప్పుడే నయం. అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన సీనియర్ నేతలు గత ఎన్నికల్లో టిక్కెట్లు రాక కొందరు, మంత్రి పదవులు దక్కక మరికొందరు మూగవోయారు. అందరూ జూనియర్ నేతలు కావడంతో ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలకు సరిగా కౌంటర్ ఇవ్వలేకపోతున్నారు. కొందరు తమకేం పట్టిందని వ్యవహరిస్తుండగా, మరికొందరు ఏం మాట్లాడితే ఏం జరుగుతందోనన్న భయంతో జూనియర్ నేతలు గళం విప్పడం లేదు. దీంతో టీడీపీ నేతల నుంచి గట్టి కౌంటర్ ఇవ్వడం లేదన్న విమర్శలు ఆ పార్టీ క్యాడర్ నుంచే వినిపిస్తుండటం విశేషం. రాజకీయాల్లో అనుభవం చాలా ముఖ్యం. ఎవరికి ఏ రకమైన సమాధానం చెప్పాలన్నది డక్కీమొక్కీలు తిన్న నేతలకు మాత్రమే తెలుస్తుంది. కొత్తగా తొలిసారి ఎన్నికయిన వారిలో కొందరు మినహాయించి మిగిలిన వారిలో పార్టీ తరుపున కౌంటర్ ఇవ్వాలన్న స్పృహ కూడా లేదని టీడీపీ సోషల్ మీడియాలో సొంత క్యాడర్ నుంచి విమర్శలువినిపిస్తున్నాయి. ఉండటానికి ఇరవై మందికిపైగా మంత్రులున్నప్పటికీ ఘాటుగా రిప్లై ఇచ్చేవారు ఒకరిద్దరు మినహాయించి ఎవరూ మాట్లాడటం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఉదాహరణకు చిలకలూరిపేటమాజీ

ఎమ్మెల్యే విడదల రజనీపై కేసు నమోదు చేసిన సంఘటనపై ఆమె అనేక ఆరోపణలు చేశారు. రెడ్ బుక్ రాజ్యాంగమని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుపై కూడా విమర్శలు చేశారు కానీ టీడీపీ నుంచి ఒక్క మంత్రి కూడా దీనిపై స్పందించలేదు. రజనీ చేసిన తప్పులను ఎండగట్టే ప్రయత్నం చేయలేదు. చివరకు ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు నేరుగా రంగంలోకి దిగి తాను కౌంటర్ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్తిపాటి పుల్లారావు స్పందించినప్పటికీ దానికి అంతగా ప్రాచుర్యం లభించలేదు. మంత్రులు ఇంత మంది ఉండి ఏం చేస్తున్నారన్న ప్రశ్నను తెలుగు తమ్ముళ్లు లేవనెత్తుతున్నారు. ఏసీబీ కేసు నమోదు చేయడంతో పాటు ఐపీఎస్ అధికారి చేసిన ఫిర్యాదు ఉన్నప్పటికీ ధీటుగా బదులివ్వలేని పరిస్థితి అమాత్యులకు ఎందుకు ఉందని నిలదీస్తున్నారు. ఇలాగే కొనసాగితే ప్రతిపక్ష విమర్శలను ప్రజలు నమ్మే అవకాశముందన్న హెచ్చరికలు కూడా వినిపిస్తున్నాయి... దీంతో పాటు వైసీపీ నేతలు సూపర్ సిక్స్ పై విపరీతమైన నెగిటివ్ ప్రచారాన్ని ప్రారంభించారు. ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చంద్రబాబు చెబుతున్నప్పటికీ ఆ విషయాన్ని ప్రజల్లో చేరవేయడంలో మంత్రులు ఎవరూ సక్సెస్ కాలేదంటున్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడిన విషయంపై వెంటనే చంద్రబాబు రియాక్ట్ అయ్యారు. ఆదుకుంటామని చెప్పారు. కానీ మంత్రులు ఎవరూ దీనిపై పెద్దగా స్పందించకపోవడం కూడా తమ్ముళ్ల ఆగ్రహానికి కారణమయింది. ప్రజల్లో వ్యతిరేకత ప్రబలే విధంగా, వైసీపీ అధినేత జగన్ కు హైప్ లభించేలా ప్రచారం జరుగుతున్నా దానిని పట్టించుకోకుండా అత్యధిక శాతం మంత్రులు మౌనంగా ఉండటాన్ని తప్పుపడుతున్నారు. ఒకరిద్దరు మంత్రులు మినహాయించి ఎవరూ యాక్టివ్ గా లేకపోవడం పార్టీలోనే విమర్శలకు తావిస్తుంది. చంద్రబాబు మరోసారి కేబినెట్ సమావేశంలో క్లాస్ పీకాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుగు తమ్ముళ్లు

# స్మార్ట్ మీటర్ స్కాం...

**ఏలూరు, మార్చి 25, పెన్ పవర్:** కర్ణాటక ప్రభుత్వ విద్యుత్ శాఖలో భారీ కుంభకోణం చోటు చేసుకుందా? అంటే తాజాగా బీజేపీ ఆరోపణలను పరిగణలోకి తీసుకుంటే అవుననే అనిపిస్తోంది. అదటుంచి ఈ కుంభకోణం తీరును గమనిస్తే.. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నేతృత్వలోంని వైసీపీ ప్రభుత్వం ఎలాగైతే స్మార్ట్ మీటర్ల పేరిట భారీ స్కామ్ చేసిందని అప్పటి ప్రతి పక్షం టీడీపీ ఆరోపించిందో.. ఇప్పుడు కర్ణాటకలోనూ అలాగే జరుగుతోంది. కర్ణాటకలో స్మార్ట్ మీటర్ కొనుగోలులో ఏకంగా ?7,500 కోట్ల స్కాం జరిగిందని ప్రతిపక్షం బీజేపీ ఆరోపించింది. సదరు టెండర్‌ను తయారీదారులకు కాకుండా సరఫరాదారులకు కేటాయించడం వల్ల స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా పెంచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాదు, సాఫ్ట్‌వేర్ మద్దతునిచ్చే సంస్థ ఇప్పటికే బ్లాక్‌లిస్ట్ అయిన కంపెనీ అని విమర్శలు వచ్చాయి. ఇతర రాష్ట్రాలతో పోల్చితే కర్ణాటకలో స్మార్ట్ మీటర్ ధరలు భారీగా పెరిగాయి. ఏషియానేట్ న్యూస్‌కు లభించిన డాక్యుమెంట్ల ప్రకారం, సింగిల్ ఫేజ్ మీటర్ ధర ?950 నుంచి ?4,998కి పెరిగింది. మరో రకమైన సింగిల్ ఫేజ్ మీటర్ ధర ?2,400 నుంచి ?9,000కి పెరిగింది. త్రిఫేజ్ మీటర్ ధర అయితే ఏకంగా ?2,500 నుంచి ?28,000కి పెరిగింది. గతంలో ఏపీలోనూ ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ లో రూ.ఏడు వేలు మీటరును రూ.36 వేలు విక్రయించారని ఆరోపణలు వచ్చాయి. గతంలో టీడీపీ నేత.. సోమిరెడ్డి పేర్కొన్న వివరాల ప్రకారం.. ఇతర రాష్ట్రాలు ఒక్కో స్మార్ట్ మీటర్‌ను రూ.4 వేలకు కొంటుంటే వైసీపీ ప్రభుత్వం రూ.36 వేల కు కొనుగోలు చేసింది ఈ స్మార్ట్ మీటర్ల కొనుగోలులో రూ.17 వేల కోట్ల అక్రమాలు జరిగాయి. ఈ భారాన్ని అప్పటి ప్రభుత్వం కరెంటు బిల్లుల్లో వేసి వసూలు చేయాలని నిర్ణయించింది. పొలాల్లో వ్యవసాయ బావులకు వాడుతున్న మోటార్లకు కూడా స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని, మోటార్లకన్నా మీటర్ల ధర రెట్టింపు ఉందని అన్నారు. 'రాజస్థాన్‌లో స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి రూ.7900 కోట్ చేశారు. ఛండీగఢ్ ప్రభుత్వ కంపెనీ రూ.7100 కోట్ చేసింది. మన రాష్ట్రంలో మాత్రం స్మార్ట్ మీటర్ ధర, నిర్వహణ కలిపి ఏకంగా రూ.36,975కు టెండర్ ఖరారు చేశారు. అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్‌కు ?900 సబ్సిడీ ఇస్తోంది. ఇతర రాష్ట్రాల్లో ఈ మొత్తాన్ని టెండర్ కంపెనీలకు మంజూరు చేసి, ప్రజలపై భారం తగ్గించగా, కర్ణాటక ప్రభుత్వం మాత్రం మొత్తం డబ్బును టెండర్ సంస్థలకు చెల్లించడంతోపాటు వినియోగదారుల నుంచి కూడా అధిక వసూళ్లు చేపట్టింది. ఒక్కో మీటర్‌పై ?9,260 అదనంగా ఖర్చు అవుతోందని ఏషియానేట్ ప్రత్యేక నివేదిక వెల్లడించింది. బెస్కాం, మెస్కాం, హెస్కాం, జెస్కాం, సెస్కాం కలిసి మొత్తం 8 లక్షల స్మార్ట్ మీటర్ల కోసం ?7,408 కోట్ల అదనపు వ్యయం అయింది. ఈ భారీ మొత్తాన్ని ఎవరికి లాభంగా మళ్లించారు? ఏ కారణంతో స్మార్ట్ మీటర్ల ధరలు భారీగా పెంచారు? టెండర్‌లో జరిగిన గోల్‌మాల్‌కు ఎవరు బాధ్యత వహించాలి? ఈ ప్రశ్నలు సంధిస్తూ హౌస్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని ప్రతి పక్షం బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# అనంతలో అద్భుతం

**అనంతపురం, మార్చి 26, పెన్ పవర్:** గ్రామాల్లో తరచుగా వింతలు జరుగుతుంటాయి. కలలోకి దేవతలు వచ్చారని, ఫలానా పని చేయాలని కొందరు చెప్తూ ఉంటారు. కొన్నిసార్లు వాళ్లు చెప్పినట్లు చేస్తే ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వస్తాయి. తాజాగా ఏపీలో ఇలాంటి ఘటనే జరిగింది. ఓ యువకుడి కలలోకి అమ్మవారు వచ్చి.. ఫలానా చోట తవ్వితే తన విగ్రహం బయటపడుతుందని చెప్పిందట. గ్రామస్తులంతా కలిసి అమ్మవారు చెప్పిన చోటుకు వెళ్లి గునపాలతో తవ్వారు. ఆశ్చర్యకరంగా అమ్మవారి విగ్రహం బయటపడింది. దీంతో గ్రామస్తులంతా ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు చేయడం మొదలు పెట్టారు. ఇంతకీ అసలు ఏం జరిగిందటే..అనంతపురానికి చెందిన అంజి అనే యువకుడు గత కొద్ది రోజులుగా అమ్మవారు ఒంటి మీదికి వచ్చిందంటూ పూనకంతో ఊగిపోతున్నాడు. అంతేకాదు, గంగమ్మ అమ్మవారు తన కలలోకి వచ్చిందని చెప్పాడు. గౌరవ గార్డెన్ వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వితే విగ్రహాలు బయటపడతాయని చెప్పిందంటూ శిగం ఊగాడు. రెండు అడుగుల లోతుతో ఆ విగ్రహాలు ఉన్నాయని అమ్మవారు తనకు చెప్పిందని చుట్టుపక్కల వారితో చెప్పాడు. అతడి మాటలు నమ్మిన స్థానికులు వాటర్ ట్యాంక్ సమీపంలో తవ్వకాలు చేపట్టాలి అనుకున్నారు. తాజాగా స్థానికుల అంతా కలిసి పూజలు చేసి అంజి చెప్పిన ప్రాంతంలో పూజలు చేసి, విగ్రహాల కోసం తవ్వకాలు మొదలుపెట్టారు. చెప్పినట్లుగానే రెండు అడుగులు తవ్వగానే గంగమ్మ అమ్మవారి విగ్రహం బయటపడింది. స్థానికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అందరూ కలిసి అమ్మవారి విగ్రహాన్ని నీటితో కడిగి, పసుపు, కుంకుమ రాశారు. పూలు, నిమ్మకాయలు పెట్టి పూజలు చేస్తున్నారు. ఈ విషయం అనంతపురం అంతా వ్యాపించడంతో అమ్మవారిని చూసేందుకు ప్రజలు తరలి వస్తున్నారు. అమ్మవారిని చూసి విగ్రహం మీద పసుపు, కుంకుమ వేసి పూజలు చేస్తున్నారు. అందరినీ చల్లగా చూడాలని కోరుకుంటున్నారు. విగ్రహాలు బయటప పడటంతో అంజి చెప్పిన మాటలు నిజమేనని అందరూ భావిస్తున్నారు. ఆయనకు గంగమ్మ అమ్మవారు ఒంటి మీదికి వస్తున్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటన అనంతపురంలో హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు ఈ విషయం పోలీసులకు తెలియడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు స్థానికులు అంతా కలిసి అమ్మవారికి ఆలయం కట్టించాలని నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు మొదలు పెడతామని చెప్తున్నారు. ఈ ఆలయంలో అంజినే పూజారిగా ఉంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆయన మూలంగానే అమ్మవారు బయటకు వచ్చారని, అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్తున్నారు.

# స్వరూపానందకు వారం రోజులు గడువు

**విశాఖపట్టణం, మార్చి 26, పెన్ పవర్:**

విశాఖ శ్రీ శారదా పీఠం వ్యవహారం ఎంతవరకు వచ్చింది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్వరూపానంద స్వామి కనిపించడం మానేశారా? స్వామి కబ్జాల వ్యవహారం బయటకు వస్తోందా? బయటకు రావడం కంటే సైలెంట్‌గా ఉండడమే బెటరని అంచనాకు వచ్చారా? మరి జీవీఎంసీ నోటీసులకు స్పందన లేకుంటే కూల్చివేతలు ఖాయమా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ రూలింగ్‌లో రాజభోగం అనుభవించిన వారిలో శ్రీ శారదా పీఠం స్వరూపానంద స్వామి ఒకరు. భక్తుల మాట కాసేపు పక్కనబెడితే ఆయన ఆశీర్వాదం కోసం రాజకీయ నేతలు, అధికారులు తెగ తిరిగేవారు. అయినా స్వామి జగన్, కొందరు మంత్రులకు మాత్రమే కనిపించేవారు. ఆ తర్వాత ప్రత్యేకంగా కొందరితో మాత్రమే మాట్లాడేవారు. వైసీపీ పాలనలో వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను ఆక్రమించుకున్నారని స్వామిపై ఆరోపణలు లేకపోలేదు. దీనికితోడు స్వామికి ప్రత్యేకంగా భద్రత సైతం ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు బాగా పరిపాలన చేస్తారంటూ రెండు ముక్కలు మాట్లాడారు. ధనుర్మాసం పూజలంటూ బయటకు వెళ్తానన్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో సెటిలవుతానని చెప్పుకొచ్చారు. చివరకు స్వామి పత్తా లేకుండా పోయారు. ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలీదు. స్వామి కోసం చాలామంది భక్తులు ఎదురు చూస్తున్నారు. స్వామి ఆశీర్వాదం తీసుకుంటే మంచి జరుగుతుందని కొందరు నమ్ముతారు. కూటమి వచ్చాక ఆయన భద్రతను పూర్తిగా తొలగించింది. ఇప్పుడు స్వామి కూడబెట్టిన ఆస్తులపై దృష్టిపెట్టింది. తాజాగా విశాఖ శ్రీ శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ నోటీసులు ఇచ్చారు. రెవెన్యూ అధికారుల సర్వేలో 22 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినట్లు గుర్తించారు. అందులో శాశ్వత కట్టడాలు నిర్మించారు. వాటిని వారంలోగా తొలగించాలని నోటీసులో ప్రస్తావించారు అధికారులు. లేకుంటే తామే కూల్చివేస్తామని మఠం మేనేజర్‌కి వాటిని అందజేశారు. తొలగింపుకు అయ్యే ఖర్చు శారదాపీఠం నుంచే వసూలు చేస్తామన్నారు. చిన ముషిడివాడలో శ్రీశారదా పీఠం ఉంది. అందులో దాదాపు 22 సెంట్ల భూమి ప్రభుత్వ స్థలం ఉంది. అందులో 203 చదరపు గజాల స్వయం జ్యోతి మండపం ఉంది. 13 గజాల స్థలం సర్వే సంఖ్య 90లో ఉంది. మిగిలిన స్థలం సర్వే సంఖ్య 91/9లో వుడా లేఅవుట్‌కి సంబంధించిన ఓపెన్ స్పేస్‌లో ఉంది. 190 చదరపు గజాల ప్రాంతంలో సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, వుడాకి సంబంధించి ఓపెన్ స్పేస్ ఉంది. ఓవరాల్‌గా చూస్తే శారదా పీఠంలో 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయి. అందులో కొంత ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం నోటీసులపై స్వామి నుంచి ఎలాంటి రియాక్షన్ లేదు. రేపో మాపో స్వరూపానందకు సంబంధించి ఇంకెన్ని కొత్త విషయాలు బయటకు వస్తాయో చూడాలి.

# ఐపీఎల్‌లో రషీద్ ఖాన్ అరుదైన ఘనత.. జస్ప్రీత్ బుమ్రాను అధిగమించిన స్పిన్నర్!

- అత్యంత వేగంగా 150 వికెట్ల ఫీట్ అందుకున్న బౌలర్ల జాబితాలో రషీద్ మూడో స్థానం
- కేవలం 122 మ్యాచ్‌ల్లో 150 వికెట్లు పడగొట్టిన స్పిన్నర్
- 124 మ్యాచ్‌ల్లో ఈ మైలురాయిని చేరుకున్న బుమ్రా
- ఈ జాబితాలో తొలి రెండు స్థానాల్లో మలింగ (105), చాహల్ (118)



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో గుజరాత్ టైటాన్స్ (జీటీ)కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అరుదైన ఘనత సాధించాడు. అత్యంత వేగంగా 150 వికెట్ల మైలురాయిని చేరుకున్న బౌలర్ల జాబితాలో మూడో స్థానంలో నిలిచాడు. పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)తో నిన్న రాత్రి జరిగిన జీటీ సీజన్ ఓపెనర్ మ్యాచ్‌లో రషీద్ ఈ ఘనత సాధించాడు. అతడు కేవలం 122 మ్యాచ్‌ల్లో 150 వికెట్లు పడగొట్టడం విశేషం. ముంబయి ఇండియన్స్ (ఎంఐ) బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను అధిగమించి రషీద్ ఈ మైలురాయిని అందుకున్నాడు. బుమ్రా 124 మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించాడు. కాగా, ఈ జాబితాలో తొలి రెండు స్థానాల్లో లసిత్ మలింగ (105), యుజ్వేంద్ర చాహల్ (118) ఉన్నారు. కాగా, అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల లిస్టులో 205 వికెట్లతో చాహల్ అగ్రస్థానంలో ఉంటే... రషీద్ 11వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక మంగళవారం రాత్రి జరిగిన ఐపీఎల్ 5వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ (జీటీ)ను పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) 11 పరుగుల తేడాతో మట్టికరిపించిన విషయం తెలిసిందే. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ 243 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (97 నాటౌట్) భారీ ఇన్నింగ్‌కు తోడు ఇతర బ్యాటర్లు కూడా రాణించడంతో గుజరాత్ భారీ స్కోర్ నమోదు చేసింది. ఆ తర్వాత 244 పరుగుల లక్ష్య ఛేదనతో బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ 232 పరుగులే చేయగలిగింది.

# ప్రయోగాలు చేసి పరువు పోగొట్టుకున్నారు: న్యూజిలాండ్ 'బి' జట్టుతో చిత్తుగా సిరీస్ ఓడిన పాకిస్థాన్




**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్త కుర్రాళ్లతో టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్ లో అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుకు ఘోర పరాభావం మిగిలింది. 5 టీ20 మ్యాచ్ ల టీ20 సిరీస్ కు 1-4 తేడాతో కోల్పోయింది. బుధవారం (మార్చి 26) సిరీస్ లో భాగంగా చివరిదైన ఐదో టీ20లో పాకిస్థాన్ పై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి రెండు టీ20 మ్యాచ్ ల్లో కివీస్ గెలవగా.. మూడో టీ20లో పాకిస్థాన్ గెలిచింది. నాలుగు, ఐదు టీ 20ల్లో న్యూజిలాండ్ గెలిచి 4-1 తేడాతో సిరీస్ ను దిగ్విజయంగా ముగించింది. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ లేకుండా సిరీస్ ఆడిన పాకిస్థాన్ కు ఘోర పరాభవం తప్పలేదు.

నేడు జరిగిన ఐదో టీ20లో పాకిస్థాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఘోరంగా విఫలమైంది. మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలలో 9 వికెట్ల నష్టానికి కేవలం 128 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కడే 51 పరుగులు చేసి రాణించాడు. షాదాబ్ ఖాన్ 28 పరుగులు చేసి పర్వాలేదనిపించగా.. మిగిలిన వారు ఘోరంగా విఫలమయ్యారు. ఒక దశలో 52 పరుగులకే పాకిస్థాన్ సగం జట్టుకు కోల్పోయింది. సల్మాన్ బ్యాటింగ్ తో పాక్ ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. 129 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. పాక్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసింది. ఈ సీరీస్ లో అద్భుత ఫామ్ లో ఉన్న ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లోనే 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్ లో 6 ఫోర్లతో పాటు ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి. ఇన్నింగ్స్ పదో ఓవర్ లో షాదాబ్ ఖాన్ బౌలింగ్ లో నాలుగు సిక్సర్లు కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. సీఫెర్ట్ తో పాటు అలెన్ (27) కూడా రాణించడంతో పాకిస్థాన్ పవర్ ప్లే లో 92 పరుగులు రాబట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 5 వికెట్లు తీసిన నీషం కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టిమ్ సీఫెర్ట్ గెలుచుకున్నారు.

# ఆసీస్ స్టార్‌పై విమర్శలు: అయ్యర్ రూపంలో మ్యాక్ వెల్‌కు బ్యాడ్‌లక్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై ప్రస్తుతం విమర్శల వర్షం కురుస్తుంది. ఐపీఎల్ కు పనికిరాడంటూ నెటిజన్స్ ఈ ఆసీస్ స్టార్ పై మండిపడుతున్నారు. మంగళవారం (మార్చి 25) గుజరాత్ టైటాన్స్ పై తొలి బంతికే ఔట్ కావడమే ఇందుకు కారణం. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఘోరంగా విఫలమైన మ్యాక్స్ వెల్ ఈ సీజన్ లోనూ అదే పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. అయితే మ్యాక్స్ వెల్ ఔట్ కు పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ కూడా ఒక కారణమని తెలుస్తుంది. సాయి కిషోర్ వేసిన ఇన్నింగ్స్ 11 ఓవర్ నాలుగో బంతిని మ్యాక్స్ వెల్ రివర్స్ స్వీప్ ఆడాడు. గుజరాత్ అప్పీల్ చేయడంతో అంపైర్ ఔటిచ్చాడు. ఈ దశలో మ్యాక్ వెల్ రివ్యూ తీసుకోవడానికి అయ్యర్ సలహా అడిగాడు. అయితే అయ్యర్ మాత్రం రివ్యూ తీసుకో అని చెప్పలేదు. ఔట్ అన్నట్టుగా సైగ చేశాడు. దీంతో ఈ ఆసీస్ స్టార్ పెవిలియన్ కు చేరాడు. ఆ తర్వాత రీప్లేలో బంతి వికెట్లను మిస్ అవుతున్నట్టు చూపించింది. మ్యాక్ వెల్ రివ్యూ తీసుకొని ఉంటే నాటౌట్ అయ్యేవాడు. కానీ అయ్యర్ సలహాతో ఔట్ అవ్వాల్సి వచ్చింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. అయితే 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. మ్యాక్స్ వెల్ ఇదే ప్రదర్శన కొనసాగితే అతను తుది జట్టులో చోటు సంపాదించుకోవడం కూడా కష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో బెంగళూరు తరపున అట్టర్ ఫ్లాప్ షో చేశాడు. మొత్తం 9 ఇన్నింగ్స్ ల్లో 52 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. శ్రేయస్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో సత్తా చాటడంతో మెగా లీగ్‌ను పంజాబ్ కింగ్స్ అదిరిపోయే విజయంతో ఆరంభించింది. మంగళవారం జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్‌లో 11 రన్స్ తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. తొలుత శ్రేయస్ మెరుపులతో పంజాబ్ 20 ఓవర్లలో 243/5 స్కోరు చేసింది. శ్రేయస్ అయ్యర్ (42 బాల్స్‌లో 5 ఫోర్లు, 9 సిక్సర్లతో 97 నాటౌట్) తొలి మ్యాచ్‌లోనే హిట్టయ్యాడు. ఛేజింగ్‌లో సాయి సుదర్శన్ (41 బాల్స్‌లో 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 74), జోస్ బట్లర్ (33 బాల్స్‌లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 54) ఫిఫ్టీలతో రాణించినా జీటీ 20 ఓవర్లలో 232/5 స్కోరు చేసి పోరాడి ఓడింది.

# మెగా అల్లుడ్ని ఎవరూ మెప్పించలేకపోతున్నారా?



వైష్ణవి చైతన్య సంప్రదాయ చీరలో అందంగా కనిపిస్తోంది



మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ నుంచి సినిమా రిలీజ్ అయి ఏడాది దాటింది. 'ఆదికేశవ' తర్వాత ఇంత వరకూ కొత్త సినిమా ప్రకటించలేదు. 'ఉప్పెన' తర్వాత వరుస ప్రభావలే వైష్ణవ్ ని ఇలా ఇరకాటంలోకి నెట్టాయి. కొడితే హిట్ కంటెంట్ తో నే రావాలనే కసి పట్టుదలతో ఏ కథని ఓపట్టాన అంగీకరించలేదని తెలుస్తోంది. ఏడాదిన్నర కాలంలో చాలా కథలు విన్నాడు. ఏదీ నచ్చలేదంట. తనకున్న సోర్సెస్ ద్వారా కొంత మంది వచ్చి కథలు చెబితే....నిర్మాతలు, దర్శకులు, నవతరం నిర్మాత లు నేరుగా ఆయన్ని అప్రోచ్ అయి చెప్పిన వారు మరికొంత మంది. కానీ వాటిలో ఒక్క కథ కూడా వైష్ణవ్ కి నచ్చ లేదు. కొంత మంది కొత్త రచయితల్ని కూడా కలిసి మాట్లాడుట. వాళ్ల దగ్గర ఉన్న కథలు కూడా వినిపించగా పెదవి విరిచేసాడుట. అంటే ఈలెక్కన వైష్ణవ్ తదుపరి సినిమా విషయంలో ఎంత కేర్ ఫుల్ గా ఉన్నాడు? అన్నది అద్దం పడుతుంది. ఇది బాగానే ఉంది. కానీ ఈ జాగ్రత్త భారీ గ్యాప్ ని కూడా క్రియేట్ చేస్తుంది. గత మూడు సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. దీంతో మార్కెట్ కూడా డౌన్ ఫాల్ అయింది. తాజాగా ఏర్పడుతోన్న గ్యాప్ తో మార్కెట్ పై మరింత ప్రభావాన్ని చూపిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి కొత్త ఏడాదైనా త్వరగా నిర్ణయం తీసుకుంటాడా? లేదా? అన్నది చూడాలి. విరూపాక్ష- తర్వాత సాయి దుర్గ తేజ్ కూడా చాలా సమయం తీసుకుని -సంబరాల ఏటిగట్టు- చిత్రాన్ని ఒకే చేసిన సంగతి తెలిసిందే. -విరూపాక్ష- అతడిని 100 కోట్ల క్లబ్ లో చేర్చిన చిత్రమైన నేపథ్యంలో సాయితేజ్ ఆచితూచి వ్యవరించాడు.



కాలాతీత అందం: దివి వడ్త్యా ఆకుపచ్చ చీరలో మెరిసింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com